సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

APTEL 14598/2015.

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి | ఆదివారం 28 ఫిబ్రవరి, 2016 సంపుటి : 1 సంచిక 22 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

## ఈవారం రాజధాని

- ఫిబ్రవరి 22, 23 తేదీల్లో కలెక్టర్ల మేథోమధనం సదస్సు విజయవాడలో నిర్వహిస్తారు.
- సీసీడీఎంఏ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి లక్ష్మీపార్థసారధి నియమితులయ్యారు.
- రెండు నెలల్లో అమరావతి రోడ్లకు శ్రీకారం
- రాజధాని ప్రాంతం రాయపూడిలో ఈద్గా మైదానం కోసం అభ్యర్థించిన గ్రామస్తులు
- లోన్ల చెల్లింపుల్లో 50 శాతం సబ్సిడీ కోరుతున్న బ్రాహ్మణులు
- రాజధానిలో మెడికల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన అమృతా యూనివర్సిటీ
- జూన్ 15 నుంచి తాత్కాలిక సచివాలయంలో కార్యకలాపాలు
- రాయపూడి మత్స్యకారుల గోడు విన్న జాతీయ మత్స్యకారుల అధ్యక్షుడు డాక్టర్. బాంజీ
- కృష్ణానది ఒడ్డున బాలాజీ గుడి నిర్మాణానికి ప్రతిపాదన
- విజయవాడలో 10వేల ఇండ్ల నిర్మాణానికి చైనా నిపుణులతో చర్చించిన కృష్ణాజిల్లా కలెక్టర్ ఏ బాబు
- ఆంధ్రలో జాతీయ సమాచార కేంద్రం ఏర్పాటు
- 25నుంచి కాపులకు రుణ మంజూరు
- ప్రతి జిల్లాలో ఆహార పార్కుల ఏర్పాటు
- పక్కా ప్రణాళికలతో కృష్ణాపుష్కరాల ఏర్పాట్లు
- అమరావతిలో అంబేద్కర్ వర్సిటీ ఏర్పాటు

# ప్రతి పేదవానికి ఇల్లుండాలి

దేశవ్యాప్తంగా 4.58 లక్షల గృహాలు

రాష్ట్రానికి 1.93 లక్షల గృహాలు

గుంటూరు జిల్లాకు 24,576

వెంకయ్యనాయుడు

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** భారతదేశాన్ని 2019 నాటికి 'స్వచ్ఛ భారత్' దేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి వెంకయ్య నాయుడు అన్నారు. గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట మునిసిపల్ పరిధిలో గురువారం దాదాపు రూ.500కోట్లు విలువగల పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఆయన శంకుస్థాపనలు చేశారు. చిలకలూరిపేట పట్టణంలో 'అమృత' పథకం కింద తాగునీరు, పారిశుద్ధ్యం, భూగర్భ డ్రైనేజి, పార్కుల ఏర్పాటుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.326 కోట్లు మంజూరు చేసింది. భారతదేశంలో ప్రతి పేదవారికి ఇల్లుండాలి అనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా4.58 లక్షల గృహాలు మంజూరు చేసిందని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1.93 లక్షల గృహాలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వీటిలో గుంటూరు జిల్లాకు 24,576 కాగా చిలకలూరిపేట పట్టణానికి 4,512గృహాలు మంజూరైనట్లు వెంకయ్య తెలిపారు .'నీతి ఆయోగ్' కార్యక్రమం కింద దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలిదశలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరు చేశారు. వీటిలో 10 లక్షలు పూర్తి కాగా 25 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసం 2016 ఏప్రియల్ 1వ తేదిన నుండి 'ప్రధాన మంత్రి పంటల భీమా పథకం'ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయనుందన్నారు. రైతులు నష్ట పరిహారాన్ని పొందేందుకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. దేశంలో చిల్లర వ్యాపారస్తులు కూడా ఆర్థికాభివృద్ధి సాధించడానికి 'ముద్ర' బ్యాంకును ప్రారంభించామని, ఈ బ్యాంకు ద్వారా రూ.50. వేల వరకూ ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఋణం పొందే అవకాశం చిల్లర వర్తకులకు ఉంటుందన్నారు. రహదారుల అభివృద్ధికి రూ 65.వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి త్వరలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటు కానుందని తెలిపారు. విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయికి పెంచనున్నట్లు వెంకయ్య నాయుడుగారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, చిలకలూరిపేట బైపాస్ రహదారి నిర్మాణానికి రూ.850 కోట్లు మంజూరు చేశామన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 20,500 మరుగుదొడ్లు నిర్మించుకుని ప్రజలు ఇతరులకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. తొలుత సత్తెనపల్లి, నరసారావుపేటలో మరుగుదొడ్ల లక్ష్యాలను పూర్తి చేసుకుని ఇతర నియోజకవర్గాలకు స్ఫూర్తిగా నిలిచాయని చెప్పారు. 'అందరికీ ఇళ్ళు' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి 1.93 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయించగా, చిలకలూరిపేట పట్టణానికి 4,512 గృహాలు మంజూరు అయ్యాయని, వీటి నిర్మాణానికి రూ.249 కోట్లు ఖర్చు కానున్నట్లు చెప్పారు.


అమృత పథకాన్ని ప్రారంభిస్తున్న వెంకయ్య నాయుడు, చంద్రబాబు, ప్రత్తిపాటి, నన్నపనేని


## సమ్మక్క-సారలమ్మ జాతరకు 40 లక్షల మంది

**మేడారం :** సమ్మక్క-సారలమ్మ గిరిజన జాతర చివరి దశకు చేరుకుంది. శనివారం అమ్మవార్ల వనప్రవేశంతో మేడారం జాతర ముగియనుంది. సాయంత్రం నాలుగు గంటల వరకు అమ్మవార్ల దర్శనం ఉంటుంది. శనివారం చివరిరోజు కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం ఈ జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా గట్టి చర్యలు తీసుకొంది. ఇప్పటి వరకు కోటి 40లక్షల మంది సమ్మక్క-సారలమ్మలను దర్శనం చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు శనివారం కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ కుటుంబ సభ్యులతో మేడారం వచ్చారు. ఆయనతో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కూడా ఉన్నారు. డీఐజీ మల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ నేతలు రేవంత్‌రెడ్డి, మల్లారెడ్డి, వేంనరేందరెడ్డి తదితరులు కూడా అమ్మవార్లను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## పానకాలస్వామి ఆలయంలో షార్ట్‌సర్క్యూట్

**రాజధాని ప్రతినిధి :** గుంటూరు జిల్లా మంగళగిరిలోని శ్రీ పానకాల లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో అగ్నిప్రమాదం సంభవించింది. సోమవారం దేవాలయంలోని ఒక ఏసీలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో ఏసీ పూర్తిగా కాలి పోయింది. అప్రమత్తమైన ఆలయ సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవ్వరూ గాయపడలేదని ఆలయ అధికారులు తెలిపారు.

## జూన్ 15 నుంచి అమరావతి నుంచే పాలన



**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** 2016 జూన్ 15 నుండి రాజధాని 'అమరావతి' నుండే పరిపాలనా కార్యక్రమాలను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత బుధవారం గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం తుళ్ళూరు మండలం వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ కాంతిలాల్ దండే అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2 లో

మత్స్యకారుల సంఘ జాతీయ నేతకు

## రాయపూడిలో సమస్యల స్వాగతం




రాయపూడిలో మత్స్యకారుల కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ భాంఠీు, చిత్రంలో మత్స్యకారులు

**రాయపూడి, రాజధాని ప్రతినిధి :** రాయపూడి గ్రామానికి ఈ నెల 15వ తేదీ వచ్చిన అఖిల భారత మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ భాంఠీుకి స్థానిక మత్స్యకారులు సమస్యలతో స్వాగతం పలికారు. గ్రామంలోని మత్స్యకారుల కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు ముందు ఉండరో అక్కడ పురోగతి ఉండదని అన్నారు. మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని, ప్రధానంగా తమ పిల్లలను చదివించి వారికి మంచి భవిష్యత్తును అందించాలన్నారు. అనంతరం స్థానికులు తమ సమస్యలను ఆయనకు ఏకరువు పెట్టారు. 1974 నుంచి తాము ఇక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 130 కుటుంబాల వరకు ఇక్కడ ఉంటుండగా, అందులో సగం కుటుంబాలకు మాత్రమే పక్కా ఇళ్లు ఉన్నాయని, మిగిలిన వారంతా పూరి గుడిసెల్లో దుర్భర జీవితం గడుపుతున్నామని వాపోయారు. చేపల వేటే

2 లో

## ఈద్గాకు స్థలం కేటాయించాలి


హుస్సేన్ ఖాన్

**రాజధాని ప్రతినిధి రాజధాని :** తుళ్లూరు మండలం రాజధాని ప్రాంత సీడ్ క్యాపిటల్‌కు అతిదగ్గరలోని రాయపూడి గ్రామంలో 400కు పైగా ముస్లిం కుటుంబాలు ఉన్నాయని, నాలుగు వేలమంది ముస్లింలు ఉన్నారని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు హుస్సేన్ ఖాన్ తెలిపారు. గ్రామంలో రెండు మసీదులు ఉన్నా, ముస్లింలంతా కలసి పండుగలను జరుపుకోవడానికి చాలినంత స్థలం లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రెండెకరాల పొలంలో ఈద్గాను ఏర్పాటు చేయాలని హుస్సేన్ ఖాన్ కోరారు. గతంలో ఎన్నిసార్లు రాజకీయ నాయకులును, ప్రభుత్వ అధికారులను విన్నవించుకున్నా తమను పట్టించుకోలేదన్నారు. వీరిలో ఎక్కువమంది లాండ్ పూలింగ్‌లో తమ భూములు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన వారేనని, కాబట్టి ఇప్పటికైనా తమ గోడు విన్పించుకోవాలని ఎంపీటీసీ పెంటుసాహెబ్, కరీముల్లా, రఫీ, యాసిన్‌లు కోరుతున్నారు.

గ్రామకంఠానికి దగ్గరలో స్థలం ఇప్పించాలని కోరుకుంటు నట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి, కలెక్టర్, సీఆర్‌డీఏ కమిషనర్‌కు గ్రామ కార్యదర్శికి, మండల ఎంపీపీకీ మొమోరాండం ఇవ్వాలని నిర్ణయించామని వారుచెప్పారు.


కృష్ణా పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా కరెంటు స్థంభాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం


రాయపూడిలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు

# రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కారానికి పాల్పడింది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మాణానికి ఎంతో కృషిచేస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలోని మంత్రులు, అధికారులు కూడా పట్టుదలతో నిర్విరామంగా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 17న వెలగపూడిలో తాత్కాలిక రాజధాని శంకుస్థాపన ఘనంగా జరిగింది. అయితే రాజధాని అంశం రాగానే మనకు బాగా గుర్తుకు వచ్చే మరొక వార్తల్లోని వ్యక్తి పండలనేని శ్రీమన్నారాయణ... రాజధాని నిర్మాణ విషయంలో ఎన్నో లోపాలను పత్రికల్లోనూ, ఎలక్ట్రానిక్ మీడియాలోనూ ప్రస్తావించడమే కాకుండా ఈ నిర్మాణం పర్యావరణానికి వ్యతిరేకంగా ఉందని గ్రీన్ ట్రిబ్యునల్‌లో కూడా పిటీషన్ వేశారు. దానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను రాజధాని వార్తలతో కూడా పంచుకున్నారు.

**ప్రశ్న : అసలు రాజధాని నిర్మాణ విషయంలో మీ ఆసక్తి ఏమిటి ?**

జవాబు : నేను విజయవాడ వ్యాస్తవుడ్ని.... రాజధాని నగరం కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో నిర్మాణం జరుగుతుందంటే నేను ఎంతో సంతోషించా... అయితే ఎప్పుడైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్షా 50 వేల ఎకరాలన్నారో 13 జిల్లాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇంత అవసరమా అనుకున్నాను. అంతేకాకుండా శివరామకృష్ణ కమిటీ లోని సభ్యులు, నిష్ణాతులు, స్కూల్‌ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్, గ్రౌండ్ వాటర్ రీసోర్స్ నిపుణులతో కూడిన కమిటీ 13 జిల్లాల్లో పర్యటించి ఒక చిన్న రాజధాని ఏర్పాటు చేసుకుంటే మంచిదని, హైదరాబాద్ నగరంలా ఒక్కచోటే అభివృద్ధి కాకుండా డీ-సెంట్రలైజింగ్(వికేంద్రీకరణ)గా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అయితే ఇందుకు వ్యతిరేకంగా రాజధాని నిర్మాణం జరగటం నాకు బాధ కలిగిస్తోంది.

**ప్రశ్న : రాజధాని నిర్మాణాన్ని మీరు ఎందుకు సమ్మతించలేక పోతున్నారు?**

జవాబు : **1. భూకంపాల తీవ్రతగల ప్రదేశం :** ఈ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఎక్కువగా ఉంటాయని శివరామకృష్ణ కమిటీ తెలిపింది... ఇక్కడ పొలాలు ఉంటే దాని తీవ్రత తక్కువగా ఉంటుంది. అదే బహుళ అంతస్తుల భవనాలు ఉంటే భూమిపై వత్తిడి పెరిగి నష్టం మరింతగా ఉంటుందన్నారు. భూకంపాల తీవ్రత వల్ల స్లోప్రోసెస్‌లో లోపలి భూమి పొరలు లిక్విడిఫికేషన్ (ద్రవరూపం) లోకి మారేఅవకాశం ఉందని కమిషన్ తేల్చింది. అందువల్ల ఇక్కడ రాజధాని కట్టడం ఏమాత్రం క్షేమదాయకం కాదు.

**2.మట్టి :** ఒండ్రుమట్టి, (అంటే బ్లాక్ కాటన్ సాయిల్) 100 అడుగుల వరకు ఇదే ఒండ్రుమట్టి, జిప్సంతోకలసి ఉంటుంది. కేవలం 30 అడుగుల లోతులో నీటి నిల్వలు ఉన్నాయి. దీనిలో 1ప్లస్ 2 కంటే ఎక్కువ నిర్మాణాలు చేపట్ట రాదని సాయిల్ టెస్టింగ్ చెబుతోంది. ఇక్కడి పంట భూములన్నీ నదీ మట్టానికంటే తక్కువ ఎత్తులో ఉన్నాయి. దీని ప్రకారం

8 లో




### శ్రీమన్నారాయణ

- ట్రిబ్యునల్ ఆదేశాల బే ఖాతరు
- లెవలింగ్ ఖర్చుతోనే రెండు రాజధానులు కట్టవచ్చు
- మంత్రుల అత్యుత్సాహం
- 400 ఎకరాలు ధ్వంసం
- ప్రధాన ప్రత్యర్థులుగా సీఆర్‌డీఏ ఛైర్మన్ చంద్రబాబునాయుడు, సీఆర్‌డీఏ కమిషనర్‌లు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

# రాజధాని వార్తలు

## సైనికుల సేవలు సదా చిరస్మరణీయం

భారతదేశం ప్రస్తుతం రెండు రకాల మనస్తత్వం కల మనుష్యులతో నిండిపోయింది. ఒకటి దేశం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడేవాళ్లు, రెండోది తమకోసం దేశాన్ని తాకట్టు పెట్టగలిగే వాళ్లు. సైనికులు మొదటి కోవలోకి వస్తారు. వారు తాము పుట్టిందే దేశ సౌభాగ్యం కోసం అని పరితపించి, అహరహం శ్రమిస్తారు. కఠిన శిక్షణకు, పరిస్థితులకు తమను తాము అనుగుణంగా తీర్చి దిద్దుకుంటారు. వాటిలో మేటివారిని సియాచిన్ పర్వత ప్రాంతానికి సైనికాధికారలు ఎంపిక చేశారు. వీరికి మంచుతుపాన్ల గురించి, ఆకస్మిక ఉపద్రవాల నుంచి ఎలా రక్షించుకోవాలో శిక్షణనిచ్చారు. ఇంకా యోగ, ప్రాణామాయ గురించి కూడా పూర్తి స్థాయిలో తెలిసి ఉంటుంది. అంటే కొన్ని గంటలపాటు వారు గాలిని బంధించినా ప్రాణాలతో ఉండగలరు. అంతేకాకుండా అత్యంత చలిలో కూడా వారికి తమ శరీరాన్ని యోగా ద్వారా వేడి చేసుకోవడం తెలుసు. అయినా మానవుడి విజ్ఞానానికి ప్రకృతి ప్రతాపానికి మధ్య ఎప్పుడూ యుద్ధమే... ఫిబ్రవరి 3న సంభవించిన ఆకస్మిక మంచు తుఫానులో పదిమంది సైనికులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. వారిని రక్షించడానికి సైన్యం చేసిన ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. ఎట్టకేలకు ఈనెల 10న సియాచిన్ బేస్‌మెంట్‌కు వారి మృతదేహాలను చేర్చారు. ఢిల్లీలో మరణించిన సైనికులకు నివాళులర్పించారు. అక్కడినుంచి వారి స్వస్థలాలకు తరలించడానికి మరి కొద్ది రోజులు... అయితే భారత సైన్యానికి సియాచిన్, లేదా మంచు పర్వతాల్లో ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటి సారికాదు. అయినా మీడియా మూలంగా అక్కడి వాతావరణం వారి స్థితిగతులన్నీ తెలుసుకున్నది మాత్రం ఇప్పుడే .. ఆరు రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడి అందరినీ ఆశ్చర్యంలో ముంచిన హనుమంతప్ప మిలట్రీ ఆసుపత్రిలో నాలుగురోజులు మృత్యువుతో పోరాడి ఓడాడు. హనుమంతప్పకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి ఆమె భార్యకు రూ.25 లక్షలు ప్రభుత్వం ఉద్యోగం, 300 గజాల ఇంటిస్థలం ప్రకటించారు. మిగతా రాష్ట్రాల అమరవీరులకు కూడా ఇదే ప్రతిపదికన కుటుంబసభ్యులకు కూడా వర్తింపజేయాలి. మన రాష్ట్రానికి చెందిన ముస్తక్ అహ్మద్‌కు రాష్ట్రప్రభుత్వం అంతే సహాయం కల్పించారు. ఉపముఖ్యమంత్రి మంత్రి కేఈ కృష్ణమూర్తి మస్తక్ అహ్మద్ భార్యకు రూ. 25 లక్షల చెక్కును అందచేసి, కర్నూలు, లేదా నంద్యాలలో 300 గజాల ఇంటిస్థలాన్ని కేటాయిస్తామన్నారు. అహ్మద్ భార్య విద్యార్హతలను బట్టి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆయన వాగ్దానం చేశారు. దేశం కోసం సర్వశక్తులూ ఒడ్డి, అహరహం అననుకూల పరిస్థితుల్లో శ్రమించి ఆత్మార్పణ గావించిన మన సైనికుల ఎంత ఇచ్చినా తక్కువే... ఏదో చనిపోయారన్న కొద్ది రోజుల సానుభూతి చూపడం కాకుండా ఎల్లప్పుడూ వారికి సహాయ సహకారాలందించాలి. ముందుగా దేశప్రేమికులకు, దేశద్రోహులకు వ్యత్యాసం తెలుసుకుంటం చాలా ముఖ్యం, ప్రతిరోజూ, ప్రతిగంటా, ప్రతినిముషం, శత్రుదేశాలనుంచో, ప్రకృతినుంచో ప్రమాదం ముంచుకొస్తున్నా నిర్భీతిగా ప్రాణాలను ఎదురొడ్డి పోరాడిన సైనికులను, సమాజ హితంకోసం పనిచేస్తున్న సంఘుసంస్కర్తలను, నిజాయితీగా విధులను నిర్వహిస్తున్న వినమ్ర అధికారులకు సమాజం సదా తోడుగా నిలవాలి.

## తుర్లపాటీయం

దశాబ్దాల పాటు ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ నిర్వహణలో నాకు తోడుగా, నీడగా ఉండేవాడు. ఆయన 2010 లో దీర్ఘ వ్యాధితో దివంగతుడయ్యాడు.! అతడు లేకపోవడం నాకు మానసికంగా తీరని లోటు. తన జీవితంలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినా, ధీరోదాత్తంగా ఎదుర్కొనాడు. అరుదైన ఆప్తమిత్రుడు లక్ష్మీదాసు! అతనిది విలక్షణ వ్యక్తితం. ఇక,జె.ఎస్.టి శాయి. ఆత్మ విశ్వాసానికి, ఆత్మగౌరవానికి ఆతనికి సాటి లేరు. నాకు వీరాభిమాని. ఆయనను మా అమ్మగారు అంటూ ఉండేది, రామన్నకు లక్ష్మణుడులాంటివాడని! అంతకంటే ఏమి చెప్పాలి ? ఏ పని అప్పగించినా, దాన్ని సాధించుకు వచ్చేవాడు. నిజాయితీకి నిలువెత్తు చిరునామా.

కారణం తరాల వల్ల ఆయన హైదరాబాద్‌కు మాకాం మార్చవలసి రావడం వల్ల నాకు ఒక చెయ్యి విరిగినట్టయింది. హైదరాబాద్‌లో ఉన్నా, ఎప్పుడూ నా యోగ క్షేమాలను తెలునుకుంటానే ఉంటాడు. మల్లాది రామకృష్ణ నాకు " మౌనభక్తుడు ". ఎక్కువగా మాట్లాడడు. కార్యవాది నాకు కొండంత అండగా నిలబడినవాడు. లోకం దృష్టిలో ఆయనపేరు "తుర్లపాటి శిష్యుడు" అంటే ఇక వేరే చేపేదేమున్నది? నా దివంగత శ్రీమతి "నాట్యరాణి" తుర్లపాటి కృష్ణకుమారి పేరిట " కృష్ణ కళాభారతి" అనే సంస్కృతిక సంస్థను నెలకొల్పి, ఇప్పటికి మూడు దశాబ్దాలుగా ఆమె జయంత్యుత్సవాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, విజయవాడలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన కళాభిమాని. ఈ ముగ్గురూ నా ఉన్నతికి ఎంతగానో దోహదం చేసిన " ముగ్గురు మాత్రులు". నా జీవితం పై వారి ప్రభావం ఎంతటిదో వారి జీవితాలపై నా ప్రభావం కూడా అంతటిదేనని వేరే చెప్పనక్కరలేదు. అయితే, నా పురోగతికి అనుక్షణం నాతోనే ఉండి, నన్ను ముందుకు నడింపించిన వారిలో వీరు అగ్రగణ్యులైతే, విజయవాడలో నేమి, ఇతర పట్టణాలలో నేమి నాకు అండదండలు అందించిన శ్రీ చెట్లపల్లి మారుతి ప్రసన్న వంటి ఆత్మీయ మిత్రులు ఎందలో, ఎందరెందరో! అందరికి నా వందనాలు. బహుశా ఇంతటి ఆత్మీయ, అభిమాన " మిత్ర సంపద " లభించడం నా మహా భాగ్యమని చెప్పాలి. వారితో ఏ ఒక్కరితో కాని నాకు పొరపొచ్చాలు కాని, అభిప్రాయ భేదాలు కాని రాలేదని చెప్పవచ్చు. వారే నన్ను " అజాత శత్రువు " అని ఆప్యాయంగా పిలుస్తుండగా, ఇక ఏ ఒక్కరినైనా దూరం చేసుకునే అవకాశం వారు నాకెలా ఇస్తారు?

**"వార్తలలోని వ్యక్తి"**

ఇందురు మిత్రులను గురించి ప్రస్తావించి నా సాహితీ జీవితంలో నాకు అత్యంత ఆప్తమిత్రుడు, కడచిన 50 సంవత్సరాలుగా నాకు పేరు ప్రఖ్యాతులు, పెద్దలు, ప్రముఖులతో పరిచయాలు సాధించిన వ్యక్తిని గురించి ఇక్కడ ప్రస్తావించకపోతే, అది నాకు నేనే అన్యాయం చేసుకోవడమే కాగలదు! నాకు తోడుగా, నీడగా వెన్నంటి నిలిచిన ఆ వ్యక్తి పేరు "వార్తలలోని వ్యక్తి " ! 1960 నేను "ఆంధ్ర జ్యోతి" లో చేరగానే దాని ఎడిటర్, జర్నలిజంలోనా ద్రోణాచార్యుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు నన్ను పిలిచి, ఇంతకు పూర్వం "హిందూ" పత్రికలో "మ్యాన్ ఇన్ ది న్యూస్" అన్న శీర్షికలో ఆ వారం ప్రముఖ వ్యక్తిని పరిచయం చేసేవారు. ఇప్పుడు వారు శీర్షికను ప్రచురించడం లేదు. మనం "ఆంధ్రజ్యోతి"లో "వార్తలోని వ్యక్తి " అన్న శీర్షికతో ప్రతిరోజు ఒక వ్యక్తిని పరిచయం చేద్దాం. ఆ పనిని నేను మీకే అప్పగిస్తున్నాను. బాగా చేయండి. మంచి పేరుతెచ్చుకోండి". అని చెప్పారు.

"అది ఎలా ఉండాలో మీరొకటి రాసి చూపించండి " అని నేను ఆయనను కోరాను. ఆయన శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యను గురించి మొట్టమొదట " వార్తలలోని వ్యక్తి" గా రాసి నాకు చూపించారు. అక్కడి నుంచి నేను శీర్షికను ప్రారంభించి, "ఆంధ్రజ్యోతి"లో నాలుగు సంవత్సరాలు ప్రతి రోజూ క్రమం తప్పకుండా రాశాను. ప్రతిరోజు ఒక ప్రముఖుని జీవిత విశేషాలను సేకరించి రాయడం ఎంత కష్టం! కాని, వాగ్దేవి ఆశీస్సులు. గురువరేణ్యుని ప్రోత్సాహంతో క్రమం తప్పకుండా రాశాను. అయితే, మధ్యలో నాకు అస్వస్థత ఏర్పడినందున, కొంతకాలం సెలవుపై వెళ్లాను. అప్పుడు మాత్రం రాయలేదు. అయితే, నేను తిరిగి "ఆంధ్రజ్యోతి" కి రాగానే నార్లగారు నన్ను పిలిచి, "వార్తలలోని వ్యక్తి"ని వదిలి పెట్టవద్దు. అది మీకే సాధ్యం. అందువల్ల, ప్రతి రోజూ వద్దు కాని, ప్రతి వారం రాయండి, చాలు" అన్నారు. అక్కడి నుంచి ఆ శీర్షికను అలాగే కొనసాగించాను. నేను "ఆంధ్రజ్యోతి" నుంచి 1992లో రాజీనామా చేసిన తరువాత కూడా రాశాను. "ఆంధ్రజ్యోతి" 1999 లో ఆగిపోయినప్పుడు "వార్తలలోని వ్యక్తి" కూడా కనిపించలేదు ! అదే సమయంలో "వార్త" దిన పత్రిక సంపాదకులు శ్రీ కె.రామచంద్ర మూర్తి నన్ను తమ పత్రికలో ఆ శీర్షికను రాయవలసిందిగా కోరారు. "వార్త" దినపత్రిక ఆవిర్భవించినప్పటి నుంచి "వార్తలలోని వ్యక్తి" ఇప్పుడు ప్రతి సోమవారం సాక్షాత్కరిస్తూనే ఉన్నాడు. ఎవరైనా "వార్తలలోని వ్యక్తి" ఎప్పుడు వస్తాడు? అని అడిగినప్పుడు, నేను చమత్కారంగా అంటూ వుంటాను.



'సోమవారం అనే వారం ఆ రోజున వస్తుందో, లేదో కాని ఆ రోజున "వార్తలలోని వ్యక్తి" వస్తాడని అంటూ వుంటాను !అ లా, 1960లో జన్మించిన "వార్తలలోని వ్యక్తి" వయస్సు ఇప్పు డు 50 సంవత్సరాలు దాటినాయి! ఇన్ని సంవత్సరాలు ఒక శీర్షికను ఒకే పాత్రికేయుడు నిర్వహించడం బహుశా జర్నలిజం చరిత్రలో అరుదేమో!

ఈశీర్షికలో సాక్షాత్కరించాలని ముఖ్య మంత్రులైన వారే కోరిన సందర్భాలు లేకపోలేదు! ఇక, ప్రముఖ వ్యక్తుల సంగతి చెప్పేదేమున్నది? అయితే, కొన్ని స్వయం నిర్ణీత సంప్రదాయాలకు లోబడి ఆయా వ్యక్తులను గుర్తించి రాస్తూ వుంటాను. 1960లో ఆవిర్భవించినప్పటి కంటె ఇప్పుడు "వార్తలలోని వ్యక్తి" రూపురేఖలు మరిపోయాయి. ఔను! ఇప్పుడు " వార్తలలోని వ్యక్తి" వయస్సు అర్థశతాబ్ది దాటింది! మరి, పరిణత వయస్సు వచ్చింది కదా!

చాంద్రమాసేన శ్రీ మన్మథనామ సంవత్సరం

## నాడీ జ్యోతిష్యం

2016 జనవరి
ఫిబ్రవరి 21 నుంచి 27 వరకు

**అన్ని రాశులవారు వయస్సు బట్టి చూసుకోవాలి**

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి, cell : 9032450197

1. **7,5,13 సం..** వయస్సువారి విద్యా విధానం బాగుంటుంది. శారీరక అలసట ఎక్కువగా ఉంటుంది. లాటరీ యోగం ప్రతి విషయంలో పనులు ముందుకు సాగుతాయి. వారి చేతుల మీద కార్య లాభాలు ఉంటాయి. ప్రతిరోజు సాయంత్రం శుభములు ఉంటాయి. స్త్రీ,బాలికలకు అంతర్గత ఆందోళన ఆతృత, టెన్షన్ ఉంటుంది. తల్లి తండ్రుల ద్వారా అంతా లాభం జరుగుతుంది.

2. **14 నుండి 20 సం...** వయస్సు వారు 18 నుండి 20 సం.. వయసు స్త్రీలకు వివాహ ప్రయత్నాలు జరగవచ్చు. విద్యార్థులకు విద్య కంటే ధన సంపద గురించి ఆలోచనలు చేస్తారు. భవిష్యత్తు మీద అంచనాలు, కోరికలు జీవితం స్థిమితంగా ఉండుటకు ప్రయత్నం చేస్తారు. స్త్రీలకు తల్లితండ్రులు, అందరి ప్రోత్సాహం అవకాశాలు ఉంటాయి. పురుషులకు యోగం.

3 **20 నుండి 26 సం..** వయసువారికి అకస్మాత్తుగా సమస్యలు రావచ్చు. అవమానాలు అపనిందలు ఉండవచ్చు. లేని శత్రువు, ఋణ, రోగ భయం లేకుండా సమస్యలు ఎదుర్కొని అంతర్గత: బహిర్గత: బలం చేకూర్చుకుని జీవితాన్ని శుభమార్గంలో నడిపింపించు కొందురు. కుటుంబవ్యవస్థను కాపాడుకుని ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగుతారు.

4. **27 నుండి 33 సం..** వయస్సు వారికి వివాహప్రయత్నాలు ఫలించుట. అకస్మాత్తుగా శుభకార్య జయ లాభములు శత్రు, ఋణ, రోగ భయం లేకుండా జీవించుట. పురుషులకు అవమాన భంగములు, అపనిందలు ఉన్నప్పటికీ శుభకార్యములు యధావిధిగా జరుగును. స్త్రీల వల్ల లాభము శుభము, స్త్రీలకు భూ, ధన, సంతాన లాభములు సర్వ సుఖసౌఖ్యములు అనుభవింతురు.

5. **34 నుండి 39 సం..** వయస్సు పురుపులకు అవమాన అపనిందా భంగములు. అన్ని రకముల సర్వసుఖములు ఉన్నప్పటికీ చికాకులు అంతర్గత: ఆత్మధైర్యంతో సమస్యలు పూర్తిగావింతురు. అందరూ అన్ని విషయాలలో సంతృప్తి చేయుట. జీవితమును సుఖవంతం చేసుకొంటారు.

6. **40 నుండి 45 సం.** వయస్సు వారికి ఆత్మాస్థైర్యంతో ముందుకు సాగుట, ప్రతి విషయంలో అందరితో అన్ని విధాలుగా జీవన పోరాటం కుటుంబవ్యవస్థను కాపాడుకొనే ప్రయత్నంలో ప్రాపంచిక జీవిత జ్ఞానముల అవగాహన. బంధుమిత్ర సపరివారులు అండదండలు.

7. **46 నుండి 52 సం..** వయస్సు వారికి కుటుంబ సర్వ సుఖసౌఖ్యములు అనుభవింతురు. తల్లితండ్రుల వల్ల శుభము కలుగును. స్త్రీల వల శుభము కలుగును. స్త్రీల వల్ల లాభములు. సంతాన విషయాలలో చికాకులు. అప్పుడప్పుడు అవమాన భంగములు. మొత్తం మీద ఆనందకర జీవితం అనుభవింతురు. అంతర్గత: బహిర్గత: సంతృప్తి చెందుదురు.

8. **52 నుండి 58 సం...** వయస్సు వారికి శారీరకబలం ఉంటుంది. అందరిపై బాధ్యత ఉంటుంది. అధిక ఆందోళన ఆతృత, అన్ని సమస్యలకు దూరంగా ఉండుటకు ప్రయత్నించి ధర్మపత్ని భార్యకు బాధ్యతలు అప్పగింతురు. స్త్రీలు ప్రధానపాత్ర వహించి కుటుంబ శ్రేయస్సు గౌరవం ప్రతిష్ట కాపాడు కొందురు. పూర్వపూజ ఫలంతో సంతోషకర జీవితం.

9. **58 నుండి 65 సం..** వయస్సు వారికి మాట, ధైర్యం, చలామణి కోల్పోవుదురు. కేవలం ప్రార్థన క్రియలు చేయుట, తాత తల్లితండ్రులు ఇచ్చిన వారి ఖర్మ అనుభవాలను గుర్తుపెట్టుకొని ధైర్యంగా ముందుకు సాగుదురు. కొన్ని సందర్భములలో అతిమెత్తగా సున్నితంగా వ్యవహరించి కార్యసాధకులు అగుదురు. మొత్తం మీద కంట్రోల్ చేసి అంతర్గత: ఆత్మసంతృప్తి చెందుదురు. లోలోపల మురిసిపోవుదురు.

10. **65 నుండి 72 సం...** వయస్సు వారికి ఆందోళన, అంతర్గత టెన్షను. మాటతో ప్రతి వ్యవహారం చక్కదిద్దుకొనుట. మెండిగా జీవన పోరాటం. కాని శత్రువుల చేతులో చిక్కుకుంటున్నామనే భయం. బంధుమిత్ర సపరివారం వల్ల అందరి సహకారంతో లాభం దినదినాభివృద్ధి లోపాలు ఉన్నప్పటికీ దైవక్రియల వల్ల అంతా సుఖముగా ఉండును.

## నత్తనడకగా వక్ఫ్ ఆస్తుల స్వాధీనం

**- కబ్జాలో 36 వేల ఎకరాల భూములు**

**- నిస్తేజంగా జిల్లా స్థాయి ప్రత్యేక కమిటీలు**

**ప్రతినిధి రాజధాని, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో వక్ఫ్ ఆస్తుల్లో 60 శాతానికి పైగా కబ్జాల్లో ఉన్నాయి. వక్ఫ్ బోర్డు కింద 69 వేల ఎకరాలు ఉన్నట్లు ఇప్పటివరకు గుర్తించారు. ఇందులో 36 వేల ఎకరాల భూములు ఆక్రమణల రెండేళ్ల క్రితమే తేల్చారు. వీటిని తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేయడానికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేశాయి. జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి.. ప్రత్యేక అధికారాలూ ఇచ్చారు. అయినా అక్రమణల స్వాధీనం నామమాత్రంగానే ఉంది. మొత్తంగా క్షేత్రస్థాయి అధికార యంత్రాంగంలో నెలకొన్న నిర్లిప్తత వక్ఫ్ భూముల కబ్జాలకు అడ్డుకట్ట వేయలేకపోతోంది. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22వ సెక్షన్ ప్రకారం వక్ఫ్ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేదు. అయినప్పటికీ దళారులు, రాజకీయ నాయకుల ప్రమేయంతో ఆక్రమణదారులు ఈ భూములను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వక్ఫ్ అధికారులూ దీన్ని అంగీకరిస్తున్నారు.

**అడ్డగోలు లీజులు...** వక్ఫ్ భూములను లీజుకు ఇస్తున్నప్పుడు ఏ అవసరం కోసం ఇస్తున్నారనే అంశంపై ఆ భూమిని తీసుకుంటున్న వారితో ఒప్పందం చేసుకోవాలి. వ్యవసాయ భూములైతే కేవలం మూడేళ్ల వరకే లీజు చెల్లుబాటవుతుంది. వక్ఫ్ ఆస్తి పరిధిలో లీజుదారు అక్రమ నిర్మాణాలు చేపడితే వీటిని వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకునేలా కేంద్ర ప్రభుత్వ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అవేమీ అమలైన దాఖలాల్లేవు. వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ల ప్రమేయంతోనే అడ్డగోలు లీజులు జరుగుతున్నాయని, కొన్నిచోట్ల రెవెన్యూ అధికారులూ చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**ప్రత్యేక అధికారాలు...** వక్ఫ్ ఆక్రమణల స్వాధీనానికి కలెక్టర్ల నేతృత్వంలో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలను గత అక్టోబరులో నియమించారు. ఇప్పటివరకూ ఏ జిల్లాలోనూ కమిటీ ఆధ్వర్యంలో ఒక్క సమీక్ష నిర్వహించలేదు. కబ్జాదారులపై ఐపీసీ, సీఆర్పీసీ చట్టాల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి.. వారిని జైలుకు పంపించవచ్చు. ఈ దిశగా అధికారులు ఇప్పటివరకూ 80 కేసులు మాత్రమే నమోదు చేశారు. అయినా నిందితులపై చర్యలు లేవు. ఆక్రమణల తొలగింపు అధికారాలూ ఈ కమిటీలకున్నాయి. ముఖ్యమంత్రి సమీక్షించినప్పుడో.. మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికారులు వెంటబడినప్పుడు మాత్రం నామమాత్రంగా కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకూ కేవలం 300 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనపరచగలిగారు.

**స్వాధీనపరచుకున్న భూమి :** కృష్ణా జిల్లాలో 93 ఎకరాలు, కడపలో 188, కర్నూలులో 11, అనంతపురంలో ఎకరం, శ్రీకాకులంలో 9, నెల్లూరులో 8 ఎకరాల భూమిని వక్ఫ్ సంస్థకు తిరిగి స్వాధీనపరిచారు.

## సృష్టి ధర్మం తెలియజేయడమే ఆధ్యాత్మికం

**కత్తిపూడి, రాజధాని ప్రతినిధి :** మానవునకు, సృష్టికి ఉన్న ధర్మమమేమిటో తెలియజేయడమే ఆధ్మాత్మికం. మొదట ఈ సృష్టి ఎలాగ జరుగుచున్నదో మానవుడు నేను ఎవరినని, తనకు తాను తెలుసుకునుట. ఎందరో మహానుభావులు, పరిశోధనలు చేసి, ఆత్మ తనకు తాను తానై యున్నది. దాని వలనే శబ్దము ఆశా భావం వల్ల, శబ్దము పట్ల ఆ శబ్దము అకార, ఉకార, మకారము, 3 గుణములు ఓం అని పేరు పెట్టుచున్నారు. ఈ 3 గుణములు త్రిగుణములుగా నామకరణము చేసుకున్నట్లుగా గ్రహించి, ఈ 3 గుణములే త్రిమూర్తులుగా సర్వము వ్యాపించి ఉంది. దీనికే ఆకాశము అని పేరుపెట్టి ఉన్నారు. దానినే తెలివి అని పేరు పెట్టియున్నారు. మరల దానినే అంతస్కరణ అని పేరుపెట్టి యున్న, దాని నుంచి మనసు అనే వాయువు అని పేరుపెట్టి ఉన్నారు. నేను అనే సంకల్పము అని పేరు పెట్టి ఉన్నారు. తెలివి, ఆకాశము, వాయువు, మనసు కలిగి ఉన్నారు. ఈ రెండు కలయిక వలన తేజోశక్తే అనేక రూపములు, సూర్య, చంద్ర, నక్షత్రములుగా, గ్రహములుగా, ఆకాశము వలె కనబడుచు ఉన్నా తెలివి వల్ల, మనసు వల్ల, కలిగినదే కాని, ఈ రెంటికీ కనిపించే స్వరూపాలు అన్నీ ఈ తెలివిచే తోచుచున్నది. ఈ రెంటికి తోచబడుచున్న జలము, భూమి అనేకము. ఈ రెండు తెలివి, మనసు ఈ రెండు లేనప్పుడు ముందు ఎమున్నదో ఎవరికీ తెలియదు. ఈ రెండిటితో కూడుకున్న జలము, భూమి, ఆకాశ తత్వము అనే తెలివే రహస్యము. ఇదంతా లేనిదే ఉన్నట్లుగా తోచబడుచూ అంటే ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి, భూమండలాలు అనేక రూపాల్లో కనబడుచూ, అనేక జీవరూపాలుగా కనబడే, ఈ సృష్టి 84 లక్షల జీవరాసులుగా, మహా జ్ఞానముచే గ్రహించి, ఈ దృష్టికి ఎవరో ఒకరు ఉన్నారు అని, ఈ తెలివి వలన కలిగినదే కాని, దీనికి ఒక యజమాని ఎవరూ కనబడడు. ఈ తెలివి వల్ల సమస్య జగత్ కారణముగా తోచబడుచున్నది. తెలుసుకొనుటకు పూర్వీకులు గ్రహించినటువంటి మార్గము. మరల ఒక్క సారి తెలుసుకుందాం. తర్వాత తెలుసు కొనుటకు సాంఖ్యా సూత్రము, తారకము, ఈ రెండు మొదట తెలుసుకుందాము. బోదానంద సకురు సత్తిరాజు సద్గురువర్యులు తెలిపారు.

## రాయపూడిలో సమస్యల స్వాగతం

**మొదటి పేజీ తరువాయి** తమ జీవనాధా రమని, కానీ ఇటీవల కాలంలో స్థానికంగా కృష్ణానదిలో చేపలు పట్టుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇసుక రీచ్‌లకు అనుమతి ఇవ్వడంతో చేపలు పెద్దగా ఉండడం లేదని, దీంతో జీవనం కష్టమవు తోందన్నారు. చేపలు పట్టుకునేందుకు కూడా పడవలు, వలలకు కూడా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం నుంచి రుణాలు అందించాలని కోరారు. కాలనీలో రోడ్లు సరిగా లేవని, విద్యుత్ సరఫరా కూడా అంతంత మాత్రమేనని తెలిపారు. మొత్తం 450 మంది వరకు ఇక్కడ జనాభా ఉండగా, ప్రాథమిక పాఠశాల కోసం మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని, ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేస్తే చిన్నారులకు ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు. వైద్య, బీమా సౌకర్యాలు కల్పించాలని భాంఢీకి విజ్ఞప్తి చేశారు. కాగా, రాజధాని నిర్మాణంలో భాగంగా తమ కాలనీని తొలగిస్తానేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కాలనీలు తొలగించవద్దని, అలాంటి పరిస్థితి వస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని భాంఢీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## అమరావతి నుంచే పాలన

**మొదటి పేజీ తరువాయి** మాట్లాడుతూ పాలనాపరమైన కార్యకలాపాలు నిర్వహించడం కోసం సచివాలయం అవసరమైనందున భవన నిర్మాణాన్ని చేపడుతున్నామని, పనులను చేపట్టే కంపెనీలు జూన్ 15లోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హైదరాబాద్ నుండి పాలన సాగించడం క్లిష్టంగా ఉన్నందున నూతన రాజధాని అమరావతి ప్రాంతంలోని వెలగపూడి గ్రామాన్ని భవన నిర్మాణానికి ఎంపిక చేశాన్నారు. ప్రస్తుతం నిర్మించే భవనం శాశ్వతమే గాని తాత్కాలికం కాదని, భవిష్యత్తులో సచివాలయం శాశ్వత భవనాలకు తరలివెళ్ళిన అనంతరం ప్రస్తుత భవనాన్ని ఇతర కార్యాలయాలకు వినియోగిస్తామన్నారు. ప్రజలు సమస్యల సత్వర పరిష్కారానికి సచివాలయం ఒక వేదిక అని అన్నారు. ఐదుకోట్లు ప్రజలకు చేరువలో పరిపాలన జరగాలన్న ఆశయంతో తాత్కాలిక ప్రాతిపదికపై సచివాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నుండి ఇక్కడికి వచ్చే ఉద్యోగులకు సాధారణ స్థాయిలో అద్దెలు ఉండేలా ఇంటి యజమానులు సహరించాలన్నారు. ఉద్యోగుల ఆతిథ్యానికి మారుపేరుగా గుంటూరు, కృష్ణా జిల్లాలు ఉండాలని ఆయన సూచించారు. దాదాపు 15 వేల మంది ఉద్యోగులు హైదరాబాద్ నుండి రానున్నారని చెప్పారు. వారందరికీ శాశ్వత పరిపాలన భవనాలను నిర్మించవలసి ఉందన్నారు. విభజన జరిగిన తరువాత రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, నష్టాన్ని పూడ్చి ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాన్ని నిలిపేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. నూతన రాజధాని 13 జిల్లాల ప్రజలకు దగ్గరలో ఉండాలనే ఆలోచనతో కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యన తుళ్ళూరు ప్రాంతాన్ని ఎంపిక చేశామన్నారు. 2015 జూన్ 6న భూమి పూజ, అక్టోబర్ 22న ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామన్నారు. సర్వే నెం.204,205,206,207,208 లలో బహుళ అంతస్తు భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. దాదాపు 9 అంతస్థుల భవన నిర్మాణం జరుగుతుందని, తొలి దశలో రెండు అంతస్తుల భవనం పూర్తి చేస్తారన్నారు. నూతన రాజధాని కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూములను ప్రభుత్వానికి అందించిన రైతుల సహాయ సహకారాలను ఎప్పటికి మరువలేమని అన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ స్థాయిలో నూతన రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. కేవలం 5 నెలల 20 రోజులలో పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణాకు తరలించామన్నారు. రాయలసీమకు కరవు రహిత సీమగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రపంచంలో యువత ఎక్కువ ఉన్న దేశం భారత్ అని , దేశంలో 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారు దాదాపు 65 శాతం ఉన్నారన్నారు. రాష్ట్ర, దేశాభివృద్ధికి వారి సేవలు వినియోగించుకుంటామన్నారు. రాష్ట్ర శాసనసభ సభావతి డా.కోడెల శివప్రసాదరావు, శాసనమండలి చైర్మన్ చక్రపాటి, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్ , రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు , రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక శాఖల మంత్రి పల్లె రఘునాధరెడ్డి , రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్.చినరాజప్ప, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు , తాడికొండ, గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు టి. శ్రావణ్ కుమార్, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతన రాజధాని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తుళ్ళూరు, మంగళగిరి జడ్.పి.టి.సి.లు నరేంద్ర, జయసత్య, తుళ్ళూరు ఎం.పి.పి. పద్మాలత, వెలగపూడి సర్పంచ్ కంచర్ల శాంతకుమారి పాల్గొన్నారు.

Edited with the trial version of Foxit Advanced PDF Editor
To remove this notice, visit: www.foxitsoftware.com/shopping

# నాలుగు నెలల్లో సచివాలయం

- తాత్కాలిక సెక్రటేరియట్ నిర్మాణ ధర కొలిక్కి
- చదరపు అడుగుకి రూ.3,350
- బిడ్‌లు ఖరారు చేసిన సీఆర్‌డీఏ
- ఎల్అండ్‌టీకి రెండు, షాపూర్‌జీ పల్లోంజీకి ఒక ప్యాకేజీ
- జూన్ 15కి పనులు పూర్తి చేస్తామన్న సంస్థలు
- కుదిరిన ఒప్పందం

**రాజధాని ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ తాతాల్కిక సచివాలయం నాలుగు నెలల్లో సిద్ధం కానుంది. దీనికి అవసరమైన భవనాల నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయి. గుత్తేదారులకు చదరపు అడుగుకి రూ.3350 చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్ అండ్ టీ రెండు ప్యాకేజీలు, షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీ ఒక ప్యాకేజీ పనులు దక్కించుకున్నాయి. జూన్ 15 నాటికి నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సంస్థలు ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. దీంతో ఆ సంస్థలతో సీఆర్‌డీఏకి ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

**సుదీర్ఘ చర్చల తర్వాత ...**

తుళ్లూరు మండలంలోని వెలగపూడి గ్రామ పరిధిలో తాత్కాలిక సచివాలయ నిర్మాణానికి జనవరి 14నసీఆర్‌డాఏ టెండరు ప్రకటన జారీ చేసింది. మొత్తం ఆరు భవనాలను జీ+ 1విధానంలో నిర్మించాలన్నది ఆలోచన. ఒక్కో భవనంలో లక్ష అడుగులు చొప్పున ఆరు లక్షల చదరపు అడుగులు నిర్మిత ప్రాంతం ఉంటుంది. ఆరు భవనాలను మూడు ప్యాకేజీలుగా విభజించి సీఆర్‌డీఏ విడివిడిగా టెండర్లు పిలిచింది. ఫిబ్రవరి 3న టెండర్లు తెరిచింది. ఎల్ అండ్ టీ, షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీలు మాత్రమే బిడ్‌లు దాఖలు చేశాయి. ఫిబ్రవరి 6న ఫైనాన్షియల్ బిడ్లు తెరిచారు. సీఆర్‌డీఏ చదరపు అడుగుకి రూ.3000 ధర నిర్ణయించగా ఈ రెండు కంపెనీలు చదరపు అడుగుకి రూ.830 అదనంగా బిడ్‌లు దాఖలు చేశాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐదు శాతం కంటే ఎక్కువ ఇవ్వడానికి వీల్లేదు. ఆ లెక్కన చదరపు అడుగుకి రూ,3150 చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ కంపెనీలు ససేమిరా అనడంతో ...పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ, అధికారులు ఆ సంస్థల ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఫిబ్రవరి 12న తెల్లవారు జమున 4.15 గంటలకు శంకుస్థాపన ముహూర్తం కూడా నిర్ణయించారు. కానీ ధర విషయంలో కంపెనీలతో చర్చలు కొలిక్కి రాకపోవడంతో ఆ కార్యక్రమం వాయిదా వేసుకున్నారు. ఆరు నెలల్లోగా తాత్కాలిక సచివాలయ భవనాల నిర్మిణం పూర్తి చేయాలంటే ప్రభుత్వం ఇస్తామంటున్న ధర తమకు గిట్టుబాటు కాదని, 10-11 నెలల గడుపు ఇస్తే పనులు చేయగలమని ఆ సంస్థలు స్పష్ణం చేసినట్టు తెలిసింది. జూన్ నాటికి సచివాలయం ఉద్యో గుల్ని ఇక్కడికి తరలించాలన్న గట్టి పట్టుదలతో ఉన్న ప్రభుత్వం ... మళ్లీ టెండర్లు పిలిస్తే మరింత జాప్యం జరుగుతుందన్న ఉద్దేశంతో ధర విషయంలో ఎల్ ఆండ్‌టీ, షాపూర్‌జీ పల్లోంజీ సంస్థలతో మంతనాలు కొనసాగించింది. ఆ సంస్థలు చదరపు అడుగుకి రూ.3500 వరకు డిమాండ్ చేశాయి. చివరికి రూ.3350కి పనులు చేపట్టేందుకు అంగీకరించాయి.



**నాలుగు నెలల్లోనే నిర్మాణం...!**

తాత్కాలిక సచివాలయన్ని 45.129 ఎకరాల్లో నిర్మించాలని నిర్ణయించారు. 27.082 ఎకరాల్లో భవనాలు నిర్మిస్తారు. 18. 047 ఎకరాల్ని పార్కింగ్ వంటి ఇతర వసతులకు వినియోగిస్తారు.

తాత్కాలిక సచివాలయ భవనాల్ని జీ+7 విధానంలో మొత్తం 24 లక్షల చదరపు అడుగుల నిర్మితప్రాంతం ఉండేలా డిజైన్ చేశారు. తొలి దశలో జీ+1 నిర్మాణమే చేపడతారు. టెండరు నోటీసులో ఈ నిర్మాణ పనులు అప్పగించిన రోజు నుంచి ఆరు నెలల్లో పూర్తి చేయాలని సీఆర్‌డీఏ షరతు పెట్టింది. ఐదు నెలల్లోనే పూర్తి చేస్తే ఒక్క శాతం, నాలుగు నలల్లోనే పూర్తి చేస్తే 2 శాతం బోనస్ ప్రకటించింది.

# ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన రామన్



**ఫిబ్రవరి 28 జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా**

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వెంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరుచుకున్నారు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరుచిన ఈ రోజును(ఫిబ్రవరి 28) నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటారు. రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై నేచర్ పత్రికలో సి.వి.రామన్ ప్రచురించిన వ్యాసాలను చూసి ప్రపంచం ఆశ్చర్యపడింది. 1930 డిసెంబరులో రామన్‌కు ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి లభించింది. 1954లో కేంద్ర ప్రభుత్వం రామన్‌కు భారతరత్న బహుకరించింది. ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశపు కీర్తి బావుటాను ప్రపంచ వైజ్ఞానిక రంగంలో ఎగురవేసిన వ్యక్తిగా చంద్రశేఖర వెంకట రామన్ చిరస్మరనీయులుగా నిలిచారు.

# తొలి స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావు



**ఈ నెల 26 తేది ఆయన వర్ధంతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మొదటి స్పీకర్ స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయనది కృష్ణాజిల్లా నందిగామ గ్రామం. ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరం 1884లో జన్మించారు. కాళేశ్వరరావు మచిలీపట్నం నోబెల్ కాలేజీలో చదివారు. ఎఫ్.ఎ అభ్యసించారు. నోబెల్ కళాశాల విద్యావేత్త, సామాజిక సంస్కర్త బ్రహ్మశ్రీ దివాన్ బహుదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు సంరక్షణలో ఉంది. కాళేశ్వరరావు 1904 ఆరంభంలో లా కాలేజ్ చేరడానికి తన తల్లి, భార్యపాటు చెన్నై వెళ్ళారు. బ్యాచిలర్ ఆఫ్ లా 1905లో పూర్తవ్వగా, జూన్ 1906లో, విజయవాడలో న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించారు. 21 మార్చి 1921న మహాత్మా గాంధీ సూచనల మీద, ఆయన లా వృత్తిని వీడి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత శాసనసభకు ఆయన తొలి స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి గౌరవప్రదమైన పాత్రను పోషించారు.

# కార్పొరేట్ ఎగవేతదారుల జాబితా ఇవ్వండి

- రుణాల పునర్ వ్యవస్థీకరణ కింద లబ్ధి పొందిన కంపెనీల పేర్లూ ఇవ్వండి
- ఆర్‌బీఐకి సుప్రీంకోర్టు ఆదేశం

**రాజధాని ప్రతినిధి :** బ్యాంకు రుణాలు రూ. 500 కోట్లకు పైగా ఎగవేసిన సంస్థల జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు మంగళవారం భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ)ను ఆదేశించింది. కార్పొరేట్ రుణ పునర్ వ్యవస్థీకరణ పథకాల లబ్ధి పొందిన కంపెనీల జాబితాను ఆరు వారాల్లోగా సమర్పించాలని స్పష్టం చేసింది. రుణ ఎగవేతదారుల జాబితాను సీల్డ్‌కవర్‌లో సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ టి. ఎస్. ఠాకుర్ నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ యు.యు. లలిత్, జస్టిస్ ఆర్ భానుమతితో కూడిన ధర్మసనం సూచించింది. తగిన మార్గదర్శకాలు లేకుండా భారీ రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎలా పునర్‌వ్యవస్థీకరిస్తున్నారని, వాటిని రాబట్టుకోవడానికి తగిన యంత్రాంగం ఉందా అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రజాప్రయోజన వ్యాజ్యాల కేంద్రం అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన వ్యాజ్యంలో ఆర్‌బీఐని పార్టీగా చేసింది. దాదాపు రూ. 14 వేల కోట్ల రుణాల కేటాయింపులకు సంబంధించి 2000ల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన హడ్కో (హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) లో భారీగా అర్ధిక అవకతవకలు జరిగాయని ఈ సంస్థ తరపున వాదిస్తున్న ప్రశాంత్‌భూషణ్ ఆరోపించారు. దాదాపు రూ. 40 వేల కోట్ల కార్పొరేట్ రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులు 2015లో రద్దు చేశాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మొండి బకాయిలు ప్రభుత్వ రంగ బ్యాంకులను ఇబ్బందుల పాలు చేస్తున్నాయని ధర్మాసనం ఇందుకు స్పందనగా వ్యాఖ్యానించింది. నిరర్ధక ఆస్తులు, మొండి బాకాయిల గురించి, బ్యాంకులు వాటిని రాబట్టుకోలేకపోవడం గురించి ఒక పత్రిక ప్రచురించిన కథనాన్ని ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రస్తావించింది. గత రెండేళ్లలో 29 ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ. 1. 14 లక్షల కోట్ల మొండి బకాయిలను మాఫీ చేశాయని ఆ పత్రిక పేర్కొంది. "వ్యాపార సామ్రాజ్యాలను నడుపుతూ రుణాలను ఎగ్గొట్టిన ప్రధాన ఎగవేతదారుల జాబితాను రుపొందించండి". అని ఆర్‌బిఐని సుప్రీం ఆదేశించింది. మొండి బకాయిల కారణంగా డిసెంబరు త్రైమాసికంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను ప్రకటించిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలు రావడం గమనార్హం. భారత బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు ప్రక్షాళించడానికి ఆర్‌బీఐ. 2017, మార్చిని గడువుగా నిర్దేశించింది.

మొండి బకాయిలు దాదాపు రూ. 6.8 లక్షల కోట్లు ఉండవచ్చని అంచనా. బ్యాంకింగ్ వ్యవస్థలోని మొత్తం మొండి బకాయిల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులకు వాటా దాదాపు 85 శాతంగా ఉంది.

ప్రశాంత్ భూషణ్ ఈ వ్యాజ్యాన్ని 2005లో దాఖలు చేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) విచారణకు ఆదేశించిందని, ఉద్దేశపూర్వక ఎగవేతదారులని ప్రకటించిన వారికి, ట్రాక్ రికార్డు అథమంగా ఉన్నవారి రుణాలు ఇచ్చినట్లు సీవీసీ తన నివేదికలో స్పష్టం చేసిందని ప్రశాంత్‌భూషణ్ చెప్పారు. సీబీఐ విచారణకు, శాఖాపరమైన చర్యలకు సీవీసీ సిఫార్సు చేసినా సంబంధిత అధికారుల ప్రమేయం ఏమీ లేదని అప్పటి ప్రభుత్వం చెప్పిందని ప్రశాంత్ భూషణ్ వెల్లడించారు.

# న్యాయవాదుల దాడిపై జర్నలిస్టుల ఆగ్రహం

- ఢిల్లీలో నిరసన ప్రదర్శన - జోక్యం చేసుకోవాల్సిందిగా సుప్రీంకు వినతి
- దుండగులపై చర్య తీసుకోవాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి

**ఢిల్లీ :** జేఎన్‌యూ విద్యార్థి సంఘ అధ్యక్షుడు కన్హయకుమార్ అరెస్టు నేపథ్యంలో పాటియాలా కోర్టు కాంప్లెక్స్ వద్ద తమపై జరిగిన దాడికి నిరసనగా జర్నలిస్టులు రోడ్డెక్కారు. పోలీసుల సమక్షంలోనే కోర్టు కాంప్లెక్స్‌లో తమపై దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. జాతీయ మీడియా ప్రముఖ సంపాదకులు, వందలాదిమంది జర్నలిస్టులు రాజధాని నఢివీధుల్లో నిరసన ప్రదర్శన చేశారు. జర్నలిస్టు మిత్రులపై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను పరిరక్షిచాల్సిందిగా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా జర్నలిస్టులు నినాదాలు చేశారు. ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా నుంచి సుప్రీంకోర్టు వరకు ప్రదర్శన నిర్వహించారు. దాడికి బాధ్యులైన న్యాయవాదుల లైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ సుప్రీం రిజిస్ట్రారుకు వినతిపత్రం అందజేశారు. పాటియాలా హౌస్‌కోర్టులో జర్నలిస్టులు, జేఎన్‌యూ విద్యార్థులు, అధ్యాపకులను న్యాయవాదుల ముసుగులో దాడి చేసినా భద్రతా సిబ్బంది స్పందించలేదని,దీనికి నైతిక బాధ్యత వహిస్తూ పోలీసు కమిషనర్ బీఎస్ బస్సీని తొలగించాలని ఆందోళనకారులుడిమాండు చేశారు. ఢిల్లీ పోలీసులపై చర్య తీసుకోవాలని మహిళా జర్నలిస్టు బృందం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు విజ్ఞప్తి చేసింది. పాటియాలా హౌస్ కోర్టులో హింసకు పాల్పడిన నిందితులపై చర్య తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించిన సుప్రీం కోర్టుకు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. రౌడీల్లా వ్యవహరించిన న్యాయవాదుల లైసెన్సులు రద్దుకు బార్ కౌన్సిల్‌ను ఆదేశించాలని కోరింది. దాడి జరిగిన 24 గంటలు గడిచినా ఒక్కరినీ అరెస్టు చేయలేదని, సీపీఐ కార్యకర్తను బీజేపీ శాసనసభ్యులు ఓపీ శర్మ కొట్టారని, కోర్టులో జరిగిన పరిణామాలపై సీసీ టీవీ పుటేజీలను పరిశీలించాలని, జర్నలిస్టులు, ఇతర మీడియా మిత్రులకు పోలీసు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# 'అగ్రి'పకడ్బందీ పథకం

- 'గోల్డెన్ ఫారెస్ట్‌లో మేనేజర్‌గా పని చేసిన వెంకటరామారావు
- 4 వేల కోట్లు ఆర్థిక మోసానికి పాల్పడి బోర్డు తిప్పేసిన సంస్థ
- అక్కడి అనుభవంతోనే ' అగ్రిగోల్డ్' మోసానికి రూపకల్పన
- సీఐడీ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడి

**ప్రతినిధి రాజధాని :** అగ్రిగోల్డ్ సంస్థ మోసాల వెనుక పకడ్బందీ పథకం ఉందని సీఐడీ ధికారులు అంచనా వేస్తున్నారు. చండీగఢ్‌లో ప్రజల నుంచి రూ. 4 వేల కోట్లుమేర డిపాజిట్లు సేకరించి.. తరువాత చెల్లించ కూండా చేతులెత్తేసిన గోల్డెన్ ఫారెస్ట్ ఇండియా లిమిటెడ్ (జీఎఫ్ఐఎల్)లో మేనేజర్‌గా పనిచేసిన అవ్వా వెంకటరామారావు.. అక్కడి అనుభవంతోనే 'అగ్రిగోల్డ్' మోసానికి పక్కా ప్రణాళిక రూపొందించి ఆచరించారని అనుమానిస్తున్నారు. అగ్రిగోల్డ్ సంస్థ చేస్తున్న సీఐడీ అధికారులు.. ఆ సంస్థ ఛైర్మన్ నేపథ్యం? ఈ మోసకారి సంస్థల ఏర్పాటుకు బీజం ఎప్పుడు, ఎలా పడింది? తదితర పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అవ్వా వెంకటరామారావు 1985 నుంచి కొన్నేళ్ల పాటు పలు ఆర్థిక సంస్థల్లో పనిచేశాడు. అవన్నీ బోర్డు తిప్పేయడంతో చివరకు చండీగఢ్ కేంద్రంగా ఏర్పాటైన గోల్డెన్ ఫారెస్ట్ ఇండియా లిమిటెడ్ (జీఎఫ్ఐఎల్) సంస్థలో 1989లో మేనేజర్‌గా చేరాడు. ఆ సంస్థలో దాదాపు అయిదేళ్లపాటు పనిచేశాడు. ఆ సమయంలోనే సులువుగా డబ్బు సంపాదన, డిపాజిట్లు సేకరణకు ఆకర్షణీయ పథకాలు, తక్కువ కాలంలోనే వ్యాపారాన్ని భారీగా విస్తరించడం, సేకరించిన నిధులను పక్కదారి పట్టించడం, ఎవరికీ చిక్కకుండా వ్యవహారాన్ని నడపడం.. వంటి అనేక అంశాలపై రామారావు పట్టు సాధించినట్లు సీఐడీ గుర్తించింది. కొన్నేళ్ల తర్వాత జీఎఫ్ఐఎల్ సంస్థ బోర్డు దాదాపు రూ.4వేల మేర ఆర్థిక మోసానికి పాల్పడింది. దీంతో ఆ సంస్థ నుంచి బయటకొచ్చిన అవ్వా.. మరికొంత మందితో కలిసి విజయవాడ 1995లో అగ్రిగోల్డ్ ఫార్మ్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిబిటెడ్ సంస్థను ప్రారంభించారు. కాలక్రమంలో ఈ సంస్థకు అనుబంధంగా అగ్రిగోల్డ్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, అగ్రిగోల్డ్ ఇన్‌ఫ్రా, డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అగ్రిగోల్డ్ పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలను నెలకొల్పారు. ప్రజల నుంచి సేకరించిన డిపాజిట్లకు కొన్నేళ్ల పాటు సక్రమంగా చెల్లింపులు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ తర్వాత చేతులెత్తేసింది. గట్టిగా నిలదీసిన వారికి భవిష్యత్ తేదీలతో (పోస్టు డేటెడ్) చెక్కులు జారీ చేసింది. ఇదంతా పథకం ప్రకారమే జరిగిందని సీఐడీ అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు సాగించి లోగుట్టు బయటకు తీసుకురానున్నారు.

**సీఐడీ కస్టడీకి అగ్రిగోల్డ్ ఛైర్మన్, ఎండీ**

అగ్రిగోల్డ్ సంస్థ ఛైర్మన్ అవ్వా వెంకట రామారావు, ఎండీ అవ్వా వెంకటశేషు నారాయణరావు అలియాస్ కుమార్‌లను వారం రోజులు సీఐడీ కస్టడీకి అనుమానిస్తూ పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు న్యాయస్థానం ఆదేశించింది. సంస్థపై నమోదైన మోసం కేసులో నిందితులైన వీరు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను ఇన్‌ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. హరిహరనాథశర్మ తిరస్కరించారు. ప్రాసిక్యూషన్ తరపున జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. ప్రభాకర్ న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. పశ్చిమగోదవారి జిల్లా పెదపాడు మండలం వడ్డిగూడేనికి చెందిన ఘంటసాల వెంకన్నబాబు అగ్రిగోల్డ్ సంస్థపై 2015 జనవరి 2న పోలీసులను ఆశ్రంచారు. అనంతరం 8 రాష్ట్రాల్లో ఈ సంస్థపై పలు కేసులు దాఖలు కావడం, బాధితులు పెద్ద సంఖ్యలో ఉండడంతో కేసుల దర్యాప్తు బాధ్యతను ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది.

# రహదారి పనులు నాణ్యతగా ఉండాలి

**పిఠాపురం రూరల్, రాజధాని ప్రతినిధి :** పిఠాపురం మండలం కుమారపురం, విరవ గ్రామాల్లో పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను మండల పంచాయతీ రాజ్ ఏఈ టి.నూకరాజు పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలని సూచించారు. నాసిరకమైన మెటీరియల్‌తో నిర్మాణం పనులు చేపడితే చర్యలు చేసుకుంటామని ఆయన కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు.

# వీరుడికి కన్నీటి వీడ్కోలు

- సైనిక లాంఛనాలతో మస్తక్ అంత్యక్రియలు
- జనసంద్రమైన పార్నపల్లె
- కుటుంబానికి రూ. 25 లక్షల చెక్కు

**రాజధాని ప్రతినిధి :** సియాచిన్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన భారతమాత ముద్దుబిడ్డ ముస్తక్ అహ్మద్‌కు గత మంగళవారం సైనిక లాంఛనాలతో అతని స్వగ్రామం పార్నెపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్రప్ర భుత్వం తరపున ఉపముఖ్యమంత్రి కే ఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ శిల్పామోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ విజయ మోహన్, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సైనికులు, వేలాదిమంది ప్రజలు అంతిమ వీడ్కోలు పలికారు. కొద్ది రోజుల క్రితం ప్రమాదశాత్తు అహ్మద్ మృతి చెందినప్పటికీ మృతదేహాన్ని కనుగొనడం, వెలికితీసేందుకు అక్కడ పరిస్థితులు అనుకూలించలేదు. దీంతో మృతదేహాన్ని స్వగ్రామానికి చేర్చడం ఆలస్యం అయింది. గత సోమవారం రాత్రి మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. మంగళవారం ఉదయం పెద్దఎత్తున బంధువులు, మిత్రులు, ప్రజలు కడసారి నివాళులర్పించేందుకు పార్నప ల్లెకు తరలివచ్చారు. ఉపముఖ్యమంత్రి కృష్ణమూర్తి వీరసైనికుని మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివా ళులు అర్పించారు. కుటుంసభ్యులను పరామార్శించారు. రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన 25 లక్షల చెక్కును వారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి కర్నూలు లేదా నంద్యాలలో 300 గజాల ఇంటి స్థలం, మృతుని భార్య విద్యార్హతను బట్టి ఉద్యోగం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. దేశరక్షణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన ముస్తక్ అహ్మద్ కర్నూలు జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. పార్నపల్లెలోని మసీదు ప్రాంగణంలో ఉన్న ముస్లిం స్మశానవాటికలో మహ్మదీయ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. సుమారు 200 మంది సైనికులు కవాతు చేస్తూ సైనిక లాంఛనాలతో మృతదేహాన్ని స్మశానవాటికకు తరలించారు. గాలిలోకి మూడుసార్లు తుపాకులు కాల్చి గౌరవవందనం సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సూమారు 30 వేల మందికి పైగా జనం తరలిరావడంతో పార్నపల్లె గ్రామం జనసంద్రంగా మారింది. ప్రజలు, మిత్రులు , వీరజవాన్‌కు కన్నీటి వీడ్కోలు పలుకుతూ వీరుడా నీకు వందనమంటూ నినాదాలు చేశారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆలస్యంగా రావడంతో అప్పటికే మృతదేహాన్ని స్మశానవాటికకు తరలించారు. చివరిక్షణంలో ఆయన వచ్చి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు.

అనంతరం వీరజవాన్ ఇంటికి వెళ్లి ఆయను కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంత్యక్రియలలో చెన్నై బెటాలియన్ కల్నల్ మధుమనీష్, నరేన్‌బాబు, మనీష్‌రావుతోపాటు సుమారు 200 మంది సైనిక సిబ్బంది, ఆర్‌డీఓ, డీఎస్పీతోపాటు పెద్దఎత్తున అధికారుల పాల్గొన్నారు.



ముస్తక్ అహ్మద్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చిన సైనికులు

## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి
9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

నవ్యాధ్రరాజధాని అమరావతి సీడ్ క్యాపిటల్ రింగులో ల్యాండుపూలింగ్‌లో ఇచ్చిన జరీబు పొలం 40 సెంట్లు కలదు. సంప్రదించండి
9440662699
Google Co-ordinates
16.561657, 80.476594

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

Edited with the trial version of Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

# హజ్‌హౌస్ నిర్మాణం జరిగేనా?

## లారీస్టాండ్ స్థలాన్ని ఇచ్చేందుకు కార్పొరేషన్ వెనకడుగు?

**రాజధాని -విజయవాడ :** స్థానిక భవానీపురం లారీ స్టాండులో హజ్‌హౌస్ నిర్మాణం జరిపే విషయంపై గందరగోళం నెలకొంది. రాష్ట్ర మంత్రి ఇక్కడే నిర్మాణం చేస్తామని చెబుతుండగా, నగరపాలక సంస్థ మాత్రం అందుకు విముఖంగా ఉంది. కొన్ని నెలల క్రితం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి పల్లె రఘునాధరెడ్డి లారీ స్టాండులో హజ్‌హౌస్ నిర్మిస్తామని చెప్పగా, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం విజయవాడలో హజ్‌హౌస్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు. ఈ ప్రకటన చేసి నెలలు గడుస్తున్నా ప్రతిపాదన ముందుకు కదలలేదు. వాస్తవానికి భవానీపురం లారీ స్టాండులో హజ్‌హౌస్ నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ నిర్ణయంపై నగర మేయర్, ప్రజాప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. సుమారు నాలుగు ఎకరాలు పైగా విస్తీర్ణం ఉన్న ఈ నగరపాలక సంస్థ స్థలాన్ని వదులుకు నేందుకు అంగీకరించడం లేదు. దీంతో హస్‌హౌస్ నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయి. వక్ఫ్ స్థలాలను వదిలిపెట్టి తమ స్థలాల్లో నిర్మాణం చేపట్టడమేమిటని ఇప్పటికే ప్రజాప్రతి నిధులు సీఎం.దృష్టికి తీసుకువెళ్లారు. అయితే.. నగర పాలక సంస్థ మేయర్, కొందరు ప్రజా ప్రతినిధుల వల్లే హజహౌస్ నిర్మాణం ముందుకు సాగటం లేదని పశ్చిమ శాసనసభ్యులు జలీల్‌ఖాన్ ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో హజ్‌హౌస్ నిర్మాణం విషయం రసవత్తరంగా మారింది. వక్ఫ్‌స్థలాలపై ముఖ్యమంత్రి నివేదిక భవానీపురం, విద్యాధరపురంలో ఉన్న మైనార్టీలకు చెందిన వక్ఫ్‌స్థలాలపై నివేదికను నగర ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. సర్వే నంబర్లతో సహా ఎంత విస్తీర్ణంలో ఉన్నదీ..? తెలిపారు. వీటిలో చాలా వరకు ప్రైవేటు వ్యక్తుల చేతులో ఉన్నాయని. కొన్నింటినీ లీజులకు ఇచ్చారంటూ నివేదిక పంపినట్లుగా కూడా తెలుస్తోంది. గట్టువెనక భవానీపురం ప్రాంతంలోనే వంద ఎకరాల వరకు వక్ఫ్ స్థలం ఉందని కూడా తెలియజేశారు. వాటన్నింటినీ వదలి నగరపాలక సంస్థ స్థలంలో నిర్మాణం చేపట్టడంపై అభ్యంతరం తెలుపుతున్నారు. నగరపాలక సంస్థకు నగర పరిధిలో అతి కొద్ది స్థలాలు మాత్రమే ఉన్నాయని, ఇవన్నీ భవిష్యత్తులో ప్రజలకు ఎంతో అవసరమవుతాయని కూడా వెల్లడించారు. వక్ఫ్ స్థలాలను వదిలి విలువైన నగరపాలక సంస్థ స్థలాల్లో హజ్‌హౌస్ నిర్మాణం చేపట్టడమేమిటంటూ..? ప్రశ్నిస్తున్నారు. వీరికి తోడు లారీ యజమానులు కూడా ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు. విజయవాడ నగర పరిధిలో తమకు సరైన స్థలం లేదని, ఎన్నో సంవత్సరాలుగా దీనికి నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హజ్ హౌస్ పేరుతో తమను ఖాళీ చేయిస్తే ఊరు కునే ప్రసక్తే లేదని చెబుతున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల, భవానీ దీక్షల విరమణ తదితర కార్యక్రమాల్లో వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు ఈ స్థలం ఎంతగానో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. వక్ఫ్ స్థలాల్లో హజ్‌హౌస్‌ల నిర్మాణం చేపట్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గం ప్రాంతంలో మైనార్టీలు ఎక్కువగా నివాసం ఉంటారు. ముఖ్యంగా పంజా సెంటర్, వించిసెంటర్, వించిపేట, భవానీపురం ప్రాంతంలో వీరి జనాభా ఎక్కువగా ఉంటుంది. రాజకీయ పార్టీలు సైతం పశ్చిమ నియోజకవర్గాన్ని మైనార్టీ వర్గాల వారికి సీట్లు ఇచ్చేందుకు సుముఖత చూపుతాయి.

వీరందరికి ఉపయో గంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని భవానీపురంలో నిర్మిస్తే వీరందరికీ ఉపయోగం గా ఉంటుంది. మక్కాకు వెళ్లే వారు ఇక్కడి నుంచే వెళ్లే అవకాశం ఉంటుంది. మైనార్టీ వర్గాలకు సంబంధించి సంక్షేమ కార్యక్రమాలను ఈ భవనం నుంచే చేపట్టే వీలుంటుంది. ఏపీలోని 13 జిల్లాల్లోని మైనార్టీలకు ఇక్కడి నుంచే సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు వీలు కలుగుతుంది. ఎక్కడో ఒక చోట హజ్‌హౌస్ నిర్మాణం చేపట్టాలని ముస్లింలు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం విధివిధానాలపై సమావేశం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విజయవాడలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం సమావేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిమిడి కళావెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. సంఘం విధి విధానాలు, సభ్యత్వ నమోదు, జిల్లా, మండల, రాష్ట్ర కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కు 5 వేల మంది ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎ.యస్. రామకృష్ణ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయి నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తదుపరి తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా "తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం " నెం.50.2016 ఏర్పాటైనట్లు తెలిపారు. ఈ సంఘం మాత్రమే పార్టీ అనుబంధ సంఘమని, వేరే సంఘాలేమైనా తెలుగుదేశం పార్టీకి అనుబంధమని చెబితే అవి చెల్లదని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కిమిడి కళా వెంకట్రావు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తెలిపినట్లు చెప్పారు. సమావేశంలో పార్టీ జాతీయ కార్య దర్శి నారా లోకేష్, ఎమ్మెల్సీలు టి.డి.జనార్ధన్, వి.వి.వి. చౌదరి, టి.యన్.యు.యస్. రాష్ట్ర అధ్యక్షులు ఎ. మోహన రావు, నాయకులు కొల్లి నాగేశ్వరరావు, పినాకపాణి పాల్గొన్నారు.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు షెడ్యూల్

1) 22.02.2016 నుండి 07.03.2016 – సభ్యత్వ నమోదు
2) 08.03.2016 నుండి 15.03.2016 – సభ్యత్వ కంప్యూటరీకరణ
3) 16.03.2016నుండి 25.03.2016 – మండల కమిటీల ఎన్నిక
4)26.03.2016 నుండి 28.03.2016 – జిల్లా కమిటీల ఎన్నిక
5)02.04.2016న రాష్ట్రకమిటీ ఎన్నిక


సమావేశంలో పాల్గొన్న ఏఎస్ రామకృష్ణ తదితరులు

# విమర్శకాగ్రేసర చక్రవర్తి 'కట్టమంచి'

**రామలింగారెడ్డి గారి వర్ధంతి ఫిబ్రవరి 24**

కట్టమంచి రామలింగారెడ్డి చిత్తూరు జిల్లా కట్టమంచి గ్రామంలో 1880 డిసెంబరు 10న జన్మించారు. చిత్తూరు-తిరుపతి మార్గంలో ఇది ఒక చిన్న పల్లె. సుబ్రహ్మణ్యం రెడ్డి, నారాయణమ్మ దంపతులకు లాయన మూడో సంతానం. సుబ్రహ్మణ్యరెడ్డి సోదరుడు పెద్దరామ స్వామిరెడ్డి రామలింగారెడ్డిని దత్త పుత్రుడుగా స్వీకరించారు.

**చదువు, పురస్కారాలు:**

సి.ఆర్. రెడ్డి చదువు వీధి బడిలో మొదలైంది. చిన్న వయస్సులోనే భారతాన్ని, అమర, బాల రామాయణాన్ని చదివారు. 1890లో ప్రస్తుత పీసీఆర్ పేరుతో ఉన్న చిత్తూరు బోర్డు ఉన్నత పాఠశాలలో మొదటిఫారంలో చేరారు. ప్రతి పరీక్షలోనూ ఉన్నత శ్రేణి సాధించారు. ఉన్నతాభ్యాసం కోసం మద్రాసు వెళ్ళి క్రైస్తవ కళాశాలలో ఉన్నత విద్య పూర్తి చేశారు. 1899లో నవ్య కావ్యరచన పోటీలో తన 19వ యేటనే ముసలమ్మ మరణం లఘు కావ్యాన్ని రచించి బహుమతి పొందాడు. 1902లో బీ.ఏ. పరీక్షలో చరిత్రలో, తత్వాశాస్త్రంలో అత్యధిక మార్కులతో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాలు తీసుకున్నారు. రామలింగారెడ్డి ఆంగ్ల తెలుగు భాషలలో మంచి వక్త. ఎన్నో బహుమతులు అందుకున్నారు. డిగ్రీలో వచ్చిన మంచి మార్కులు ఫలితంగా ప్రభుత్వం స్కాలర్‌షిప్పుతో ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్ళారు. 1903లో అతని తెలివితేటలకు, సామర్థ్యానికి గుర్తింపుగా రైట్ బహుమతి లభించింది. 1904లో 'విద్వాంసుడు' పురస్కారం అందుకున్నాడు. 1905లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో యూనియన్ లిబరల్ క్లబ్ కార్యదర్శిగా ఎన్నికై, అక్కడ పలు ఉపన్యాసాలతో ఆంగ్లేయుల మన్ననలు ప్రశంసలు అందుకున్నారు. భారతీయుడుగా ఇలాంటి అసాధారణ గౌరవం దక్కడం అదే ప్రథమం. 1906లో ఎం.ఏ. పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఇతని విశేష విషయ పరాజ్ఞానం, సమయస్ఫూర్తి, వాగ్ధాటి, హస్యచతురతలకు అక్కడివారు ఆశ్చర్యపడేవారు. బరోడా సంస్థానాదీశుడు శాయాజీరావు గైక్వాడ్ సి.ఆర్. రెడ్డి ప్రతిభను గుర్తించి, తన సంస్థానంలో విద్యాశాఖలో ఉద్యోగం ఇవ్వదలచి, అందుకోసం వివిధ విశ్వవిద్యాలయాలను సందర్శించడానికి అమెరికా పంపారు.



**ఆచార్యునిగా ఉద్యోగ బాధ్యతలు**

తన విదేశీ పర్యటన పూర్తయ్యాక 1908లో స్వదేశానికి వచ్చి తన 28వ ఏట కళాశాలలో ఆచార్యునిగా తన తొలి ఉద్యోగం ప్రారంభించారు. అనంతరం విద్యావ్యవస్థను మరింత అధ్యయనం చేయడానికి అమెరికా, ఫిలిప్పీన్స్, జపాన్ దేశాలలో పర్యటించారు. ఆ తర్వాత మైసూరు మహారాజా కళాశాలలో ఆచార్య పదవి స్వీకరించారు. అక్కడ ఆచార్యునిగా, ప్రిన్సిపాల్‌గా, విశ్వవిద్యాలయ రూపకర్తగా, విద్యాశాఖాధికారిగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఇక్కడ పనిచేసిన 12 సంవత్సరాల కాలంలో హరిజనులకు పాఠశాలలో ప్రవేశం కల్పించడానికి కృషి చేశారు. విద్యార్థులు అతనిని ఆచార్యునిగా అమితంగా గౌరవించారు. అతని ప్రణాళిక ఆధారంగా మైసూర్ విశ్వవిద్యాలయాన్ని 1916లో ప్రారంభించారు. తరువాత రెండేళ్లపాటు మైసూర్ సంస్థానం విద్యాశాఖాధికారిగా నియమితులయ్యారు. ఆ హోదాలో "ప్రతి ఊరికి ఒక పాఠశాల" అనే ఉద్యమం ప్రారంభించారు. 1921లో అకస్మాత్తుగా తన పదవికి రాజీనామా చేశారు. రాజకీయంలో 1921 తరువాత పాల్గొన్నారు. 1922లో ఒక స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో గెలిచి శాసనసభలో ప్రవేశించారు. ఆ తార్వాత రెండోసారి చిత్తూరు నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. 1921-25 మధ్య కాలంలో మద్రాసు కౌన్సిల్ సభ్యుడిగా ఉనారు. జస్టిస్ పార్టీలో కీలక పాత్ర పోషించి తర్వాత యునైటెడ్ నేషనలిస్టు పార్టీలో చేరి డిప్యూటీ లీడర్‌గా వ్యవహరిం చారు. 1935లో కాంగ్రెస్ తరపున మద్రాసు కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. 1936లో కొంతకా లంపాటు చిత్తూరు జిల్లా బోర్డు చైర్మన్‌గా పనిచేశారు. శాసన సభలో సి.ఆర్ .రెడ్డి ప్రసంగాలు గొప్పగా ఉండేవి.

**ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపనకు కృషి**

ఆంధ్రులకు ఒక విశ్వవిద్యాలయం ఉండాలని శాసన సభలో కట్టమంచి ఎన్నో ప్రసంగాలు చేశారు. శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి ఆంధ్రా యూనివర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా 1926 నుంచి విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. అయితే ప్రభుత్వ దమననీతికి నిరసనగా తన ఉపకులపతి పదవికి రాజీనామా చేసి చిత్తూరు తిరిగి వచ్చారు. తరువాతి ఉపకులపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విదేశాలకు వెళ్ళినప్పుడు రెండోసారి 1936లో మళ్లీ వీసీగా బాధ్యతలు చేపట్టారు. 1949 వరకు 14 సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగారు. 1949లో మద్రాసు విశ్వ విద్యాలయం ప్రొ-ఛాన్సలర్ పదవిని స్వీకరించారు. సాహిత్యరంగంలో సరికొత్త భావాలకు, నూతన ఆలోచనా రీతులకు మనోవికాసాత్మకమై విమర్శలకు కట్టమంచి దోహదపడ్డారు. ఒకవైపు తెలుగు కవితను మరోవైపు కవితా విమర్శను నూతన శోభతో కొత్తకాంతులతో ఆవిష్కరించిన సాహితీమూర్తి. సంభాషణలతో దెబ్బకు తీయగల నేర్పు, వాదనాచాతుర్యం ఆయన శైలి. హాస్య ప్రియత్వం, ఛలోక్తులు, చమత్కార సంభాషణా నైపుణ్యం వంటి లక్షణాలతో అందరినీ ఆకట్టుకునేవారు. ఆయన రచించిన ముసలమ్మ మరణం తొలి ముద్రణ 1900 లో జరిగింది.

కవిత్వతత్త్వ విచారం, ఆంధ్రసర్వకళాశాల విద్యాప్రవృత్తి, లఘు పీఠికా సముచ్చయం, వ్యాసమంజరి, పంచమి, వేమన అనే తెలుగు రచనలు రాశారు. డా.సి.ఆర్.రెడ్డి పీఠకలు పేరుతో 1983లో సంకలనాన్ని ప్రచురించారు. ఆంగ్లంలోను ఆయన చేయి తిరిగిన రచయితే.


డ్రామా ఇన్ ద ఈస్ట్ అండ్ వెస్ట్, స్పీచస్ ఆన్ యూనివర్సిటీ రిఫార్మ్, డెమోక్రసీ ఇన్ కాంటెపరరీ ఇండియా ఆంగ్లంలో ఆయన రచనల్లో కొన్ని, విమర్శలో విప్లవము తెచ్చి విమర్శకాగ్రేసర చక్రవర్తి అని కీర్తి తెచ్చుకున్నారు.



కట్టమంచి కృషితో స్థాపితమైన ఆంధ్ర విశ్వవిద్యాలయం

# మూత్రపిండాలు-వాటి ధర్మాలు

మూత్రపిండాలు చాలా ముఖ్యమైన అవయవాలు. జీవి మనుగడకి మెదడు, గుండె, మూత్రపిండాలు మూలాధారాతంతలు. జీవి చేసే కార్యకలాపాలన్నింటినీ నియంత్రించేది మెదడు. శరీరం నాలుగు మూలలకీ రక్తాన్నీ ప్రసరింప చేయటానికి పంపు వంటి సాధనం గుండె. రక్తంలో చేరుతున్న కల్మషాన్ని గాలించి, వడపోసి, శుభ్రం చేసే పని మూత్రపిండాలది. ఇవి రక్తాన్ని శుభ్రపరుస్తాయి. మూత్రపిండాలు విరామం లేకుండా పని చేసి రక్తాన్ని శుభ్రంగా ఉంచుతాయి. రక్తంలో ఎక్కువగా ఉన్న నీటిని, విషతుల్యాలనూ ఎప్పటికప్పుడూ వడకట్టేస్తూనే ఉంటాయి. ఒక రోజులో మన మూత్రపిండాలు దాదాపు 200 లీటర్ల రక్తాన్ని వడ కడతాయని అంచనా. ఇవి ఒంట్లో నీరు-లవణాల సమతుల్యత దెబ్బతినకుండా చూస్తుంటాయి. రక్తపు పోటుని నియంత్రించడంలో కూడా ముఖ్య పాత్ర వహిస్తాయి. ఒకొక్క మూత్రపిండం చిక్కుడు గింజ ఆకారంలో, పిడికిలి ప్రమాణంలో ఉంటుంది. ఈ రెండూ వీపుకి మధ్యభాగంలో, కడుపుకి వెనుక, పక్క ఎముకలకి దిగువగా, వెన్నుకి ఇటూ అటూ ఉంటాయి. తరచుగా ఎడమ వైపు ఉండే మూత్రపిండం కుడి పిండానికి ఎదురుగా కాకుండా రెండు సెంటీమీటర్లు ప్రాప్తికి ఎగువకి ఉంటుంది. ప్రతి పిండం దాదాపు 10 సెంటీమీటర్లు పొడవు, 5 సెంటీమీటర్లు మందం ఉండి, దాదాపు 150 గ్రాముల బరువు ఉంటుంది. ఈ బిందాలలోనికి రక్తం వృక్క ధమని ద్వారా వెళ్ళి, శుభ్రపడి వృక్క సిర ద్వారా బయటికి వస్తుంది. (ఇంగ్లీషులో 'రీనల్' అనే విశేషణం 'మూత్రపిండాలకి సంబంధించిన' అనే అర్థాన్ని ఇస్తుంది. సంస్కృతంలో ఇదే అర్థం వచ్చే ధాతువు 'వృక్క'.) చిక్కటి రక్తనాళాల వలయంతో నిండి ఉంటాయి కనుక మూత్రపిండాలు చూడటానికి ముదురుఎరుపు రంగులో ఉంటాయి. మన మూత్రపిండాలు ప్రతి రోజూ దాదాపు 200




లీటర్ల రక్తాన్ని వడకట్టి అందులోంచి సుమారు 2 లీటర్ల కల్మషాలనీ, అధికంగా ఉన్న నీటిని తోడేస్తాయి.

**చిక్కుడు గింజ ఆకారం**

చిక్కుడు గింజ ఆకారంలో ఉన్న మూత్రపిండాలు ఒక పక్క కుంభాకారంగానూ, మరొక పక్క పుటాకారంగా ఉంటాయి. ప్రతిమూత్రపిండము లోపల దాదాపు మిలియన్ (1,000,000) ప్రత్యేకమైన గలన కణాలు ఉంటాయి. మూత్రపిండాలకి ఈ గలన కణాలు ఆయువు పట్టు. ఒకసారి పాడయితే వీటిని మరమ్మత్తు చెయ్యలేము. పేరుకి గలన కణాలని అన్నా ఇవి ఉత్త గలన ప్రక్రియ(లేదా వడపోత) ఒక్కటీ చేసి ఊరుకోవు. రక్తంలోని మలినాలను వడపొయ్యటం, తరువాత ఆరోగ్యంగా ఉండే రక్తానికి ఉండవలసిన లక్షణాలన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూడటం- ఇవి ఈ గలన కణాల ముఖ్య బాధ్యతలు. ఈ గురుతర బాధ్యతలు నెరవేర్చడానికి ప్రతి గలన కణం లోపల రెండు కర్మాగారాల లాంటి ఉపభాగాలు ఉంటాయి. వీటిలో ఒక భాగం పేరు గ్లోమెరూల్సు, రెండవ పేరు చిట్టిగొట్టం. ఇది సన్నటి చుట్టబెట్టిన చిన్న గొట్టం మాదిరి ఉంటుంది. ఈ సంక్లిష్ట వాతావరణంలో కేశనాళికలలో రక్తం ఒక ప్రక్క ప్రవహిస్తూ ఉంటే- రకరకాల రసాయన ప్రక్రియల ప్రభావం వల్ల- రక్తం నుండి మూత్రం వేరవుతుంది. అంతే కాకుండా రక్తంలో రసాయన తుల్యతలు అన్నీ ఉండవలసిన విధంగా అమర్చబడతాయి. మనం తినే ఆహారం జీర్ణం అయి రక్త ప్రవాహంలో కలిసినప్పుడు అనవసరమైన పదార్థాలు కొన్ని రక్తంలో చేరతాయి. కట్టెలు కాలినప్పుడు నుసి మిగిలినట్లు శరీరం తన పనులు తాను చేసుకొనే సందర్భాలలో కొన్ని మలిన పదార్థాలు జీవకణాలలో తయారవు తాయి. ఇలా రక్తంలో చేరిన మలినాలని మూత్రపిండాలు సత్వరం శరీరం నుండి బహిష్కరించకపోతే రక్తం కలిసే ఉంటాయి. అప్పుడు ఆ ప్రవాహంలో ఉన్న సోడియం, పొటాషియం, భాస్వరం మొదలైన ద్రవ్యాలని తూకం వేసి, శరీరం అవసరాలకి సరిపడా రక్తంలో ఉండనిచ్చి, మిగిలిన వాటిని బయటికి తోడుతాయి. మూత్రపిండాలలో ఉన్న గ్లోమెరూల్సు, చిట్టిగొట్టాలూ, ఈ పదార్థాలు ఎక్కువైనా చిక్కే, తక్కువైనా చిక్కే. మూత్రపిండాలు చేసే పనిని వృక్కధర్మం అంటారు. రెండు ఆరోగ్యమైన మూత్రపిండాలు ఉంటే వృక్కధర్మం నూటికి నూరు పాళ్ళూ జరుగుతోందని అంటారు. సర్వ సాధారణంగా ప్రతివారికి కావలసిన దానికంటే ఎక్కువగా ఉంటుంది ఈ ధర్మం. కొందరు ఒకే మూత్రపిండంతో పుడతారు. అయినా సరే వారు మామూలుగానే బతుకుతారు. కొందరు ఒక మూత్రపిండాన్ని విరాళంగా ఇచ్చేస్తారు. అయినా సరే ఆ రెండో మూత్రపిండం జరగవలసిన పనిని జరిపి చెయ్యగలదు. శరీరానికి కావలసిన ఎర్ర కణాల ఉత్పత్తికి సహాయం చేసి రక్తహీనత రాకుండా కాపాడుతుంది.అంతేకాకుండా రక్తంలో ఉన్న నీటి మట్టాన్ని నియంత్రించి తద్వారా రక్తపు పోటుని నియంత్రిస్తుంది. దెబ్బలు తగలటం వినా, మూత్రపిండాల ఆరోగ్య భంగానికి ముఖ్య కారకులు మితిమీరిన రక్తం పోటు, అదుపుతప్పిన రక్తపు చక్కెర ఘట్టం, కొన్ని రోగాలను నయం చేసి క్రమంలో వాడే మందుల వల్ల. కనుక మూత్రపిండాల ఆరోగ్యం పరిరక్షించుకోవాలంటే ముందు రక్తపు పోటుని అదుపులో పెట్టాలి. ఆ తరువాత డయబెటీస్ రాకుండా జాగ్రత్త పడాలి. వీటి అవతరణకి వంశానుగత కారణాలు కొంతవరకు ప్రేరకాలు అయినా, మంచి అలవాట్లతో వీటిని నియంత్రించవచ్చు. ఈ మంచి అలవాట్లలో ముఖ్యమైనది ప్రతి రోజూ చలాకీగా జీవితం గడపటం, శరీరం బరువుని అదుపులో పెట్టుకోవటం, పొగతాగుడు మానటం, ఆరోగ్యకరమైన తిండి తినటం.

**మూత్రపిండాల్లో రాళ్ళు**

ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామానికి చెందిన హన్మంతు(49) మూత్రాశయం నుంచి వైద్యులు 250 గ్రాముల రాయిని తీశారు. చిన్న చిన్న మోతాదులలో మూత్రాశయంలో రాళ్లు ఏర్పడటం సర్వ సాధారణం. ఫ్లోరైడ్ అధికంగా ఉన్న నీటిని తాగితే అది ఒక పొరగా ఏర్పడి క్రమేణ రాయిగా మారుతుంది. రోజుకు ఐదు నుంచి ఏడు లీటర్ల నీటిని తాగితే రాళ్ల ఏర్పడే అవకాశం ఉండదు. ఒక వేళ ఇది వరకే చిన్న చిన్న రాళ్లు ఏర్పడి ఉంటే మూత్రంతోపాటే బయటికి వచ్చే అవకాశం ఉంది.

# బస్సుల కోసం పడిగాపులు..

**అమరావతి :** అమరావతి నుంచి గుంటూరుకు వందలాది మంది ఉద్యోగులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. వారు బస్సుల్లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్‌కి ఫోన్ చేసినా వారు స్పందిచడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాబోయే మహా రాజధాని నగరం.. కానీ ఇక్కడ తిరగడానికి బస్సులు లేవని వాపోతున్నారు. అమరావతిలో ప్రసిద్ధి చెందిన అమరలింగేశ్వర ఆలయం, మరియు ధ్యానబుద్ధ విగ్రహం వంటివాటిని తిలకించడానికి వేల మంది ఈ ప్రాంతానికి రాకపోకలు సాగిస్తుంటారని, కానీ గంటల తరబడి వేచి ఉన్నా ఏ ఒక్క వాహనం రావడం లేదని ప్రయాణీకులు చెబుతున్నారు.

**కాళ్లకు చక్రాలు కట్టుకొని పరుగులు పెడ్తున్న విద్యార్థులు..**

కళాశాలకు వెళ్లే విద్యార్థులు బస్సుల కోసం నానా పాట్లు పడుతున్నారు. బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి వేచి కళ్ళు కాయలు కాస్తున్నాయి. తప్ప బస్సులు రావడం లేదని వాపోతున్నారు. తగిన సమయానికి కాలేజీకి చేరుకోలేకపోతున్నాం.. అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. బస్సులు చాలక రద్దీ ఎక్కువై నిల్చొని ప్రయాణించాల్సి వస్తోందని వారు చెబుతున్నారు.


బస్సులు లేక ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రజలు

# మానవాళికి ఖురాన్ మార్గదర్శనం

**ప్రతినిధి రాజధాని :** సర్వ సృష్టికర్త అల్లాహ్ అంతిమ ప్రవక్త హజ్రత్ మహమ్మద్ (స)పై అవతరింపజేసిన దివ్య ఖురాన్ సర్వమానవాళి కోసం ప్రళయదినం వరకు మార్గదర్శనం చేస్తుందని రేడియన్స్ ఇంగ్లీషు వారపత్రిక చీఫ్ ఎడిటర్, ప్రముఖ టీవీ చానల్స్ ప్రసంగీకుడు జనాబ్ మౌలానా ఇజాజ్ అహ్మద్ అస్లమ్ తెలిపారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ గత ఆదివారం విజయవాడలో నిర్వహించిన మూడో ఖురాన్ కంఠస్త పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర ఖురాన్‌ను సర్వమానవాళి కోసం అవతరింపజేసినాట్లు చెప్పారు. దివ్య ఖురాన్‌ను విశ్వసించిన ముస్లిములు వాటి సూక్తులను అర్థం చేసుకుంటూ తమ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**విజేతలు వీరే..** రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గన్నారు. హిందూ మతానికి చెందినా విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనడం విశేషం. 3-5 ఏళ్ల విభాగంలో షేక్ ఫర్హాత్ (తాడికొండ), ఆస్‌రసయిఖ (రాజమండ్రి), షేక్ నూరుల్ హసన్ (గుంటూర్) వరుసగా మొదటి మూడు బహుమతులు సాధించారు. 6-12 సంవత్సరాల విభాగంలో హమ్‌జీ (విజయవాడ), మహమ్మద్ వసీమ్ (భీమవరం), ఆలియ ఫర్హాత్ (విజయవాడ) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జమాతె ఇస్లామి హింద్ (జేఐహెచ్) రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుస్సలాం దస్తగిర్, యునైటెడ్ ఫోర్ ఫన్ ఖురాన్ స్టడీస్ చైర్మన్ మహమ్మద్ దావూద్, అలీఖుర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

Edited with the trial version of Foxit Advanced PDF Editor
To remove this notice, visit: www.foxitsoftware.com/shopping

# ఆంధ్రా షెల్లీ... దేవుల పల్లి

( కృష్ణశాస్త్రి వర్ధంతి సందర్భంగా.. )

దేవులపల్లి కృష్ణశాస్త్రి (1897–1980) ప్రసిద్ధ తెలుగు కవి. తెలుగు భావ కవితా రంగంలో కృష్ణశాస్త్రి ఒక ప్రముఖ అధ్యాయం. ఆయన రేడియోలో లలితగీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు. ఈయన తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం, దగ్గరలోని రామచంద్రపాలెం అనే గ్రామంలో ఒక పండిత కుటుంబంలో 1897 నవంబరు 1న జన్మించారు. ఆయన తండ్రి, పెద తండ్రి గొప్ప పండితులు. వారింట్లో నిరంతరం ఏదో సాహిత్యగోష్ఠి జరుగుతూ ఉండేది. కృష్ణశాస్త్రి చిన్న వయసు నుండి రచనలు ప్రారంభించారు. పిఠాపురం హైస్కూల్‌లో విద్యాభ్యాసం సాగింది. పాఠశాలలో తన గురువులు కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం ఆంగ్ల సాహిత్యంలో తనకు అభిరుచి కల్పించారని దేవులపల్లి చెప్పేవారు. 1981లో విజయనగరం వెళ్ళి డిగ్రీ పూర్తి చేసి తిరిగి కాకినాడ పట్టణం చేరారు. పెద్దాపురం మిషన్ హైస్కూలులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు.

**బ్రహ్మసమాజం ఉద్యమంలో కీలకపాత్ర..**

ఆ కాలంలో వ్యవహారిక భాషావాదం, బ్రహ్మ సమాజం వంటి ఉద్యమాలు ప్రబలంగా ఉన్నాయి. కృష్ణశాస్త్రి తన అధ్యాపకవృత్తిని వదిలి బ్రహ్మసమాజంలో చురుగ్గా పాల్గొన్నారు. అదేసమయంలో సాహితీ వ్యాసాంగం కూడా కొనసాగించారు. 1920లో వైద్యం కోసం రైలులో బళ్ళారి వెళుతుండగా ప్రకృతి నుండి లభించిన ప్రేరణ కారణంగా 'కృష్ణపక్షం కావ్యం' రచించారు. 1922లో భార్యా వియోగానంతరం ఆయన రచనలలో విషాదం అధికమైంది. తరువాత మళ్ళీ వివాహం చేసుకుని, పిఠాపురం హైస్కూల్‌లో ఉపాధ్యాయులుగా చేశారు. కానీ పిఠాపురం రాజుగారికి కృష్ణశాస్త్రి భావాలు నచ్చలేదు. కృష్ణశాస్త్రి ఆ ఉద్యోగం వదలి బ్రహ్మసమాజంలోను, నవ్య సాహితిసమితిలోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఎందరో కవులలు, పండితులతో పరిచయాలు జరిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సన్నిహితంగా ఉంటూ హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొనడంతో బంధువులు ఆయనను వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యా వివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు జరిపించారు. సంఘ సంస్కరణ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు "ఊర్వశి" కావ్యం రచించారు. 1929లో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్‌తో పరిచయం ఏర్పడింది. ఆ ఇద్దరు మధ్య సాహితీ సంబంధాలు ఏర్పడ్డాయి. 1933–41 మధ్యకాలంలో కాకినాడ కాలేజిలో తిరిగి లెక్చరర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో మల్లీశ్వరి చిత్రానికి పాటలు రాశారు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించారు. అంతేకాకుండా 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ' గా ప్రసిద్ధులైన దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి సాహిత్యం ఇక్షురసార్ణవం వంటిదని శ్రీశ్రీ శ్లాఘించారు. లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం– కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాన్ని రాసిన కవి. ఆత్మ నివేదన, ఆరాధన గల భక్తిగీతాలు కూడా అనేకం. రాజమకుటం, సుఖదు:ఖాలు, కలిసిన మనసులు, అమెరికా అమ్మాయి, గోరింటాకు తదితర చిత్రాల్లో 170 పాటలను కృష్ణశాస్త్రి రాశారు. 'భక్త ప్రహ్లద (1931)'తో ప్రారంభమైన తెలుగు సినిమా పాట 80లో అడుగు పెట్టింది. ఈ ఎనిమిది పదుల కాలంలో సుమారు 400 మంది కవులు దాదాపు 34 వేల పాటల్ని (అనువాద గీతాన్ని మినహాయించి) రాశారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి. గొప్ప వ్యక్తిగా, రచయితగా, భావకవుల ప్రతినిధిగా పేరుపొందారు.

దేవుల పల్లి కృష్ణశాస్త్రి ప్రసిద్ధ తెలుగు కవి, తెలుగు భావ కవితారంగంలో కృష్ణశాస్త్రి ఒక ప్రముఖ అధ్యాయం. దేవుల పల్లి కృష్ణశాస్త్రి వర్ధంతి ఈ నెల 24వ తేదీ.



**గొంతు మూగబోయినా ఆగని కలం**

కృష్ణశాస్త్రి గొంతు 1963లో అనారోగ్య కారణంగా మూగబోయింది. కాని ఆయన రచనా పరంపర కొనసాగింది. ఆయనకు అనేక సన్మానాలు ప్రశంసలు లభించాయి. 1980 ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు. కర్ణాటక, లలిత, జానపద సంగీత కళానిధి, వింజమూరి సోదరీమణులలో ఒకరైన కళాప్రపూర్ణ అవసరాల(వింజమూరి) అనసూయదేవి కృష్ణశాస్త్రి మేనకోడలు. కృష్ణశాస్త్రి 1975లో ఆంధ్ర విశ్వ విద్యాలయములో కళాప్రపూర్ణ, 1978లో సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మభూషణ్ అనే పురస్కారాలు పొందారు. 'మనకు కీట్సు, షెల్లీ, వర్డ్సు వర్తుల వంటి కవులు లేరు. ఆ కవులు మన దేశంలో కృష్ణశాస్త్రిగారుగా పుట్టినారని నా అభిప్రాయం' అని విశ్వనాథ సత్యనారాయణ పొగిడారు. ఒకసారి ఆయన బెజవాడ నుండి బళ్ళారికి రైలులో వెళుతుండగా చుట్టూ ఉన్న పొలాల సౌందర్యానికి, రైలు లయకూ పరవశించి "ఆకులో ఆకునై, పూవులో పూవునై" అని పలవరించారట. అది తెలుగు భావకవితా యుగంలో ఒక ముఖ్య క్షణం. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి కవితలు ఆయన ఖండకావ్యా సంపుటిలో ఉన్నాయి.

**కృష్ణశాస్త్రి రచించిన కావ్యాలు** : అమృతవీణ, అమూల్యాభిప్రాయలు, బహుకాల దర్శనం, నాలుగు భక్తి నాటికలు, కృష్ణశాస్త్రి వ్యాసావళి, మంగళహారతి, శర్మిష్ఠ – 6 శ్రవ్య (రేడియో ) నాటికలు, శ్రీ అండాళ్ళు తిరుప్పావు కీర్త నలు నాటిక 1993, సినిమా పాటల సంకలనం–1996, శృంగార నాటికలు, సంగీత పాటలు, మహతి, వెండితెర పాటలు–2008. మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. సీతామాలక్ష్మి సినిమా– మావి చిగురు తినగానే కోయిల పలికేనా, మేఘ సందేశం–ఆకులో ఆకునై, పూవులో పూవునై, గోరింటాకు–గోరింట పూచింది కొమ్మ లేకుండా, కార్తీక దీపం – ఆరనీయకుమా ఈ దీపం, కృష్ణ పక్షము, ఒక దేశభక్తి గీతం... జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ, దివ్యధాత్రి!భారత మాత.

# రూ. 251కే స్మార్ట్‌ఫోన్..

**మీరట్ :** వేల రూపాయలు ఖరీదు చేసే స్మార్ట్ ఫోన్‌ను కేవలం రూ.251కే ఇస్తానంటే ఎవరు మాత్రం వద్దంటారు. అదీ మొబైల్ వినియోగం అత్యంత వేగంగా పెరుగుతున్న భారతదేశంలో అటువంటి ప్రకటన వస్తే ప్రజలు ఆ సదవకాశాన్ని వినియోగించుకోకుండా ఉంటారా...ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే చర్చ. అదే 251 రూపాయలకే స్మార్ట్ ఫోన్. అమ్మకాలు మొదలు పెట్టగానే సర్వర్‌లు క్రాష్ అయ్యేంత రష్. ఇంతలా భారీగా రింగింగ్ బెల్స్ సంస్థ హైప్ క్రియేట్ చేసింది. లక్షల సంఖ్యలో బుకింగ్‌లు జరిగాయి. ఇందులో ఏదో మోసం ఉందని, ఎంత లేద నుకున్నా రూ.2300 కంటే తక్కువగా స్మార్ట్ ఫోన్ వచ్చే అవకాశం లేదని మిగిలిన సెల్‌ఫోన్ కంపెనీలు వాదిస్తున్నాయి. శనివారం నాటికి 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. అయితే మరి రూ.251 స్మార్ట్ ఫోన్‌ను రింగింగ్ బెల్స్ ఎలా అందిస్తుందో చూడాల్సిందే మరి.

**కిరాయి కొట్టు నుంచి మొబైల్ కంపెనీస్థాయికి**

రూ.251కే స్మార్ట్ ఫోన్ అనే ప్రకటనతో దేశం మొత్తం దృష్టిని ఆకర్షించిన రింగింగ్ బెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మోహిత్ గోయల్ ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఉత్తరప్రదేశ్‌లోని షమ్లీ జిల్లాలో గర్హిపుక్త అనే చిన్న పట్టణంలో కిరాణా కొట్టు నిర్వహించే కుటుంబానికి చెందిన మోహిత్ గోయల్ ఎవరో నిన్నటి వరకు ఆపట్టణంలోని వారికే సరిగ్గా తెలియదు. ఇప్పుడు మాత్రం ఎక్కడ చూసినా చర్చంతా గోయల్ గురించే. పెద్ద పెద్ద వ్యాపార దిగ్గజాలకు సైతం సాధ్యం కాని ధరకు స్మార్ట్ ఫోన్‌ను అందించేందుకు పూనుకున్న మోహిత్ గోయల్ తండ్రి రాజేష్ గోయల్ గర్హిపుక్తలో 'రామ్ జీ' పేరుతో చిన్న కిరాణం కొట్టును నడిపిస్తున్నాడు. మోహిత్ చిన్నతనంలో తండ్రికి కిరాణా దుకాణం నిర్వహణలో సహకరించేవాడు. గర్హిపుక్తలోనే ఓ కాన్వెంట్ చదువు పూర్తి చేసిన మోహిత్.. నోయిడాలోని అమితి యూనివర్సిటీ నుండి ఇంజనీరింగ్‌లో గ్రాడ్యు యేషన్ పూర్తి చేశాడు. ఇటీవల మోహిత్ గర్హిపుత్ర వెల్లినప్పుడు ఓ కంపెనీని ప్రారంభిం చాలను కుంటున్నట్లు చెప్పాడని, అయితే అప్పుడు అది ఇంతగా ప్రజల్లోకి వెళ్లేదని అనుకోలేదని అక్కడి వారు చెబుతున్నారు. బీజేపీ సీనియర్ లీడర్ మురళీ మనోహర్ జోషి చేతుల మీదుగా జరిగిన ఫ్రీడమ్ 251 మొబైల్‌ను లాంచ్ కార్యక్రమానికి తాము కూడా వెళ్లామని కొందరు స్థానికులు తెలిపారు.



# ఇషా.. మిక్కీ.. ఓ రక్షణ యాత్ర...

ఆమె

చెబుతున్నారు ఇషా గుప్తా.



తల్లిదండ్రులు ఆడపిల్లలను బయటికి పంపాలనుకోండి ఎవరినైనా తోడిచ్చిపంపుతారు. ఆఖరికి ఆమెకన్నా చిన్నవాడైన తమ్ముడినైనా... దూరంగా చదివించాలను కోండి హాస్టల్‌లో పెడతారు. అదే ఉద్యోగం కోసం అయితే చుట్టాల ఇంట్లో ఉండమంటారు. మొత్తానికి ఎవ్వరూ ఆడపిల్లలను బయటకు ఒంటరిగా పంపడానికి ఇష్టపడరు. అదేమంటే ఆడపిల్లలకు రక్షణ కావాలంటారు. రోజులు బాగోలేదని చెబుతారు. అయితే అవన్ని ఒట్టి అపోహలే ...దేశంలో రక్షణకు కొదువ లేదంటూ బైక్‌పై రివ్వున సాగిపోతారు. ...ఇషాగుప్తా... భారత దేశంలో ఆడవారికి రక్షణ లేదన్నారని ఎవరన్నారు అంటారు బెంగళూరుకు చెందిన ఆమె... తన ప్రియమిత్రుడు మిక్కీ(బైక్)తో 17 రాష్ట్రాల నుంచి ఒంటరిగా ప్రయాణిస్తున్నారు. భారత్‌లో మహిళలకు రక్షణ లేదని అందరూ అంటుంటారు కానీ, అదేం కాదు ...ఈ ఒంటరి ప్రయాణంలో తానేమీ ఇబ్బందులు పడలేదంటారామే..అలాగని పోకిరీ వాళ్లకు నేను సవాల్ విసరటం లేదుగాని, ఇప్పటికే అనేక నగరాలను దాటుకుంటూ వెళ్లినా అందరూ తనవైపు ఆరాధనగా చూడటమే నాకు తెలుసంటారు. తన ఈ ప్రయాణంతో నేను చెప్పేది ఒకటే ...భారత్‌లో మహిళలకు రక్షణకు కరువు లేదంటారు. దేశానికి ఉన్న అపప్రదని తొలగించ డానికే నేనీ యాత్రను మొదలు బెట్టానంటారు. మన చుట్టూ చాలా మంది మంచివాళ్లు ఉన్నారంటారు. ఇషా....

గత ఏడాది ఇదే సమయంలో ఆమె ఢిల్లీ, ముంబై, కోల్‌కత, ఉదయ్‌పూర్, వారణాసిలలో పర్యటించి అక్కడి స్కూలు పిల్లల్ని, కార్పొరేట్ సంస్థల్ని, కాలేజీ విద్యార్థులను ఆమె కలుసుకున్నారు. రెండేళ్ల క్రితమే ఆమె బైక్‌ను నేర్చుకున్నారు. అంతలోనే ఆమె దేశయాత్ర చేపట్టేంత మెళకువలను నేర్చుకున్నారు. 2013లో కాశ్మీరులోని లడఖ్ వెళ్లాను. ఆ ప్రదేశం నా మనస్సుకు హత్తుకు పోయింది. నేను చూడాల్సింది ఇంకా చాలా ఉందని పించింది. ఎందుకంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టునే ఉపయోగించడంతో పూర్తిగా చూడలేకపోయానని పించింది. బెంగుళూరు తిరిగిరాగానే ఒంటరిగా తనివి తీరా చూడాలనిపించింది. అప్పుడే నేను మిక్కీని తీసుకున్నాను. అప్పటి నుంచి మేమిద్దరం దోస్తులయ్యాం. చాలా సంతోషంగా అన్నిచోట్లకు తిరిగి వస్తున్నాం అంటారు ఇషా. ఇప్పుడు కేరళ, తమిళనాడు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్‌లలో పర్యటిస్తున్నారు... ట్రావలింగ్‌పై మక్కువతో నాలుగేళ్ల క్రితం ఎంతో సుఖవంతమైన ఉద్యోగాన్ని సైతం వదులుకొన్నానంటారు.

'కుటుంబ విషయాలకు వస్తే మా అమ్మ మలయాళీ, తండ్రి ఉత్తరప్రదేశ్, మేము ముగ్గురు అక్కాచెల్లెళ్లం. అయితే మా చిన్నప్పుడే అమ్మ చనిపోయింది. మానాన్న డాక్టర్..ఎప్పుడూ బిజీగా ఉండేవారు. ఆయన కూడా మా అమ్మ చనిపోయిన పదేళ్లకు మరణించారు. దాంతో మాకు అన్నిపరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం కావాల్సి వచ్చింది. దాంతో భయాలు పోయాయి' అంటారు ఆమె. రోడ్డు మీద నేను ఎలాంటి విపత్కర పరిస్థితులూ ఎదొర్కోలేదు. అయితే నాతో మాట్లాడటానికి కొంతమంది భయపడుతుంటారు. కాని ఒక్కటి మాత్రం చెప్పగలను. వారు నావైపు ఆరాధనగా చూస్తారు. కొత్త వ్యక్తులతో మాట్లాడటానికి ఎంతో మంది ఆసక్తి చూపరంటారు. కొడైకెనాల్ నుంచి వస్తూంటే మొదట థేనీ వచ్చింది. అసలు నేనెప్పుడూ ఈ సిటీ గురించి విని కూడా ఉండలేదు. కాని ఎత్తైన కొండలు, నీళ్ల కొలనులు ఎంత అందంగా ఉన్నాయో... అలా చూస్తుండి పోయా...అన్నట్టు.. నా ప్రయాణం కూడా ప్రపంచ రికార్డే.

నేనిప్పుడు అందమైన లొకేషన్లతో ప్రేమలో పడ్డానని

# రూ.1కోటి 25 లక్షలతో కలకుర్రులో అభివృద్ధి పనులు

- 1.5 కిలో మీటర్ల మేర ప్రధాన రహదారి
- 9 అంతర్గత రోడ్ల నిర్మాణాలు
- ఎమ్మెల్యే చింతమనేని ఆశీస్సులు

**రాజధాని వార్తలు– ఏలూరు :** దెందులూరు నియోజకవర్గం పరిధిలోని కలకుర్రు గ్రామంలో రూ.1 కోటి 25 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్, ఘంటశాల మంగాదేవి పెద్దిరాజు దంపతులు రాజధాని ప్రతినిధికి తెలిపారు. నియోజక వర్గం శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్ ఈ నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు చెప్పారు. గ్రామంలో ఈ నాబార్డ్ నిధులతో 1.5 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి నిర్మాణం జరుగుతోందన్నారు. ఇప్పటికే రూ.30 లక్షలతో రహదారి నిర్మాణంలో రబ్బీస్ పనులు పూర్తి చేశామన్నారు. ఇవి గాక మరో రూ.25 లక్షలతో గ్రామంలోని వివిధ వార్డులలో 9 అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎమ్మెల్యే నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేశామని వారు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా పాత విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంభాలను పునర్నిర్మించడం జరిగిందన్నారు.



గ్రామ సర్పంచ్ ఘంటశాల మంగాదేవి ,పెద్దిరాజు దంపతులు

గ్రామంలో ఇటీవల నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు వివరించామన్నారు. ఈ మేరకు గ్రామంలో అర్హులైన మహిళలకు దీపం పథకం కింద 65 గ్యాస్ కనెక్షన్‌లు, 26 రేషన్‌కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటివరకు ఉన్న 85 పెన్షన్‌లకు అదనంగా మరో 15 పెన్షన్‌లు మంజూరు చేశామన్నారు. గ్రామంలోని ఉమ్మడి కుటుంబాలకు అదనపు మీటర్‌లు మంజూరు చేశామని తెలిపారు. గ్రామం అభివృద్ధికి నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన కృషి అభినందనీయమని చెప్పారు. గ్రామ అభివృద్ధికి గ్రామంలోని జన్మభూమి కమిటీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీల సహకారంతో పాటు గ్రామ పంచాయతీ పాలక వర్గ ఉప సర్పంచ్ మండల రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు బలే వెంకటర్రావు, ఘంటశాల బాల నాగమ్మ, సైదు విమల, ఘంటశాల తిరుపతిరాజు, ముంగర మరియమ్మ, ఘంటశాల లక్ష్మీకాంతం, గ్రామ పెద్దలు, బలే వెంకర్రావు, ఘంటశాల దావీదు రాజు, సమిష్టి కృషితో గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళుతున్నామన్నారు.





గ్రామ పంచాయతీ కార్యాలయం



గ్రామంలో ప్రధాన రహదారి నిర్మాణం

# కొల్లేరు రైతులకు పరిహారం ఏదీ?

**రాజధాని వార్తలు – ఏలూరు :** కొల్లేరును 5 కాంటూరు నుండి 3వ కాంటూరుకు కుదిస్తామన్న తెలుగుదేశం ఎన్నికల వాగ్దానాన్ని మరిచిపోయారని కొల్లేరు సంఘం నాయకుడు ఘంటశాల పెద్దిరాజు ఆరోపించారు. 2006లో లవ్ అగర్వాల్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో కొల్లేరు ఆపరేషన్‌లో 77,138 ఎకరాలు జీవోలో పెడితే 86 వేల ఎకరాలు కొట్టేశారన్నారు. దీనికి అదనంగా 9 వేల ఎకరాలు కొట్టేశారన్నారు. ఈ భూములలో 7,500 ఎకారాల సొసైటీదారులు,14,800 ఎకరాల పట్టాదారులతో పాటు చిన్న చితకా రైతులు, ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులు ఉన్నారన్నారు. కొట్టేసిన భూములకు నష్ట పరిహారం చెల్లించకపోవడంతో కొల్లేరు రైతాంగం పరిస్థితి రోజు రోజుకూ దయనీయంగా మారిందన్నారు.

ఒక వైపు కాలుష్యం.. మరోవైపు కిక్కిస పెనుభూతం ఒక వైపు కాలుష్యం.. మరోవైపు కిక్కిస (పిచ్చిమొక్కల) పెనుభూతం రైతులను వెంటాడుతోందన్నారు. కాలుష్యం కారణంగా, కొల్లేరులో చేపల వేటపై ప్రభుత్వం నిబంధనల వల్ల చేపలు పట్టే పరిస్థితి లేక లంక రైతాంగం విలవిల్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నలబై ఏళ్ల క్రితానికి, నేటికీ కొల్లేరులో చాలా మార్పులు సంభవించాయన్నారు. కొల్లేరు పరిసర ప్రాంతాలైన విజయవాడ, గుడివాడ, భీమవరం, ఆకివీడు, ఏలూరు, తాడేపల్లిగూడేలతో పాటు కృష్ణాపరివాహక ప్రాంతాల నుంచి వచ్చే మురుగు కొల్లేరులో కలవడం వల్ల అందులో చేపలు అంతరించి పోతున్నాయన్నారు. కొల్లేరులో కూడా ఐదు అడుగుల మేర మురుగు మేట వేసుకుపోయిందన్నారు. భవిష్యత్‌లో ఉత్తరప్రదేశ్‌లోని సరస్వతీ నది పరిస్థితే కొల్లేరుకు దాపరిస్తుందని, ప్రభుత్వం కూడా ఈ విషయం ఆలోచించాలన్నారు. విదేశాల నుండి వేసవి విడిదికి వచ్చే పక్షులకు కొల్లేరు అంతరించి పోవడంతో అవి ఆహారం కోసం చెరువులలో చేపలపైనే ఆధారపడుతున్నాయని తెలిపారు. కొట్టేసిన భూములకు నష్టపరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు 120 జీవో జారీ చేసిందన్నారు. కొల్లేరులో 14,800 ఎకరాల భూమికి గాను 10 వేల మంది రైతులు ఉన్నారని ఘంటశాల పెద్దిరాజు వివరించారు.

***హామీ మరచిన పాలకులు***

***విదేశీ అతిథులకు కొల్లేరులో తిండి కరువు***

***మురుగునీటితో చేపలకు ముప్పు***

# హస్తకళలు వారసత్వ సంపద

శిల్పారామం ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఎగ్జిబిషన్ కో– ఆర్డినేటర్ శివరామకృష్ణ

**రాజధాని ప్రతినిధి – గుంటూరు :** భారత సంస్కృతి, సాంప్రదాయాలకు హస్తకళలు వారసత్వ సంపద అని, రాష్ట్ర రాజధాని నగరంగా మారిన తరువాత ప్రప్రథమంగా ఈ హస్తకళా ప్రదర్శనలు, ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నగర వాసులకు అందుబాటులోకి రావడం చాలా సంతోషకం మని శిల్పారామం ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఎగ్జిబిషన్ కో– ఆర్డినేటర్ శివరామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువులను వారే స్వయంగా విక్రయిస్తున్న ఈ ఎగ్జిబిషన్ నగరవాసులు ఆదరించాలన్నారు. న్యూఢిల్లీలోని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ హస్తకళల అభివృద్ధి కమిషనర్ సహకారంతో శిల్పారామం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 9.00 గంటల వరకు గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర ప్రాంగణంలో హస్తకళా ప్రదర్శన ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ ప్రదర్శనలో 15 రాష్ట్రాల నుండి పలువురు కళాకారులు పాల్గొంటారు. వివిధ అలంకరణ సామాగ్రిని తయారుచేసిన హస్త కళాకారులు నేరుగా వినియోగదారునికి అందజేయాలనే లక్ష్యంతో తమ శాఖ ఆధ్వర్యముతో కళాకారుల ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, మార్కెటింగ్ సదుపాయములు వారి జీవనోపాధికి ఉపయోగపడడమే కాక వినియోగధారులకు తక్కువ ధరలకు వస్తువులు లభ్యమౌతాయన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన శిల్పారామం(వైజాగ్) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. గణేష్ మాట్లాడుతూ హస్తకళలల ఎగ్జిబిషన్‌లకు ప్రజాధరణ అధికంగా ఉండటంతో కళాకారులు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. మన సంప్రదాయ హస్తకళను ప్రోత్సహిస్తున్న, పోషిస్తున్న వినియోగదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ హస్తకళల ఎగ్జిబిషన్ పట్టచిత్ర, సిల్వర్ ఫిలిగ్రి, ముత్యాల నగలు, గ్లాస్ జ్యూవలరీ, ఆర్ట్ మెటల్‌వేర్, లక్క బొమ్మలు, కొండపల్లి బొమ్మలు, బ్యాంగిల్స్, డోక్రా కాస్టింగ్స్, కలంకారి, టై అండ్ డై, ఫైటింగ్స్, కార్పెట్స్, స్టోన్ కార్వింగ్స్, ఉడెన్ కార్వింగ్స్, పాటరీ, టెర్రకోట, మంగళగిరి చేనేతలు తదితర అలంకరణ సామాగ్రి ఉంటాయన్నారు. గుంటూరు నగరంలో అందరికీ అందుబాటులో ఉన్న శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ హస్తకళల ఎగ్జిబిషన్‌కు అధిక సంఖ్యలో నగర వాసులు విచ్చేసి, కళాకృతులను తిలకించి హస్తకళాకారులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి వాటిని ఆదరించాల్సిందిగా కోరారు.

Edited with the trial version of Foxit Advanced PDF Editor
To remove this notice, visit: www.foxitsoftware.com/shopping




# అసలేం జరిగింది..!!

దేశంలో అదొక అత్యుత్తమ విద్యాసంస్థ... దానిలో విద్యకొనసాగించడం ప్రతిష్టాత్మకంగా భావిస్తారు విద్యార్థులు. కుల, మత ప్రాంతీయ విభేదాలు, లింగ వివక్ష కొంచెం కూడా ఉండదు. అత్యుత్తమ ఐడియాలజీ (భావప్రకటనలు) వారి సొంతం. విద్యతోపాటు ఉన్నత విలువలు పెంపొందించడంలో ఆ సంస్థకు పెట్టిందిపేరు. అదే ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ. దేశం నలుమూలల నుంచి అక్కడ విద్యాభ్యాసం చేయటానికి వస్తారు. అంతేకాదు అనేక దేశాలవారు విద్యార్థులుగా, పరిశోధకులుగా ఇక్కడ తమ ప్రతిభాపాటలవాలకు పదును పెట్టుకుంటుంటారు. ఇక్కడ సీటు కోసం వేల దరఖాస్తులు వస్తే కేవలం వందల సంఖ్యలో మాత్రమే ఎంపికవుతారు. అయితే ఇటీవల ఈ విద్యాసంస్థ విద్యార్థులు, ఆచార్యులు కోర్టులు చుట్టూ తిరుగుతూ, ఆందోళనలు చేపడుతుండడంతో అన్ని పత్రికల వార్తల్లో మొదటి పేజీలో ఆ సంస్థ నిలుస్తోంది. ఈ ఆందోళనలలో నిజానిజాలను ఇప్పుడు తెలుసుకుందాం..

కొద్దిరోజుల కిందట ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ (జవహర్‌లాల్ యూనివర్సిటీ) లో కొందరు యువకులు ఉపకులపతిని కలసి తామంతా ఉర్దూ సాంస్కృతిక కార్యక్రమం జరుపుకుంటామని అనుమతిని కోరారు. దానికి ఆయన అంగీకరించారు. ఏబీవీపీ కార్యకర్తలు ఆయన్ను బలవంతం చేయడంతో రెండోరోజుకు అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ ఉర్దూ సాంస్కృతిక కార్యక్రమాన్ని జరిపారు. దీంతో ఏబీవీపీ కార్యకర్తలకు, వారికి మధ్య ఘర్షణ నెలకొంది. దాన్ని నివారించే ప్రయత్నంలో యూనివర్సిటీ విద్యార్థినాయకుడు కన్హన్ కుమార్ సర్ధిచెప్పె సమయంలో అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం, వారు అతన్ని అరెస్టు చేయడం జరిగిపోయింది. అయితే విద్యార్థులంతా అఫ్జల్‌గురు సంస్మరణ సభ నిర్వహించారని, ఈ ఘటనతో వేర్పాటు వాదానికి ప్రయత్నిస్తున్నారని అధికార పార్టీ నిందలు వేస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.



## వర్సిటీలోకి పోలీసులు

చేతివేళ్ల మీద లెక్కపెట్టేంత సంఖ్యలో ఉన్న అధికార పార్టీ విద్యార్థి సంఘం తమ రాజకీయ కక్షతో ఈ దారుణానికి పాల్పడిందని వామపక్ష విద్యార్థి సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. అయితే అరెస్టుకు విద్యార్థులపై ఉపయోగించిన చట్టం చాలా దారుణమైంది. అంటే దేశద్రోహ కేసును నమోదు చేయడం విద్యార్థులను, ఉపాధ్యాయులను కలచి వేస్తోంది. దానికి తోడు హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కాశ్మీరు వేర్పాటువాద సంస్థ లష్కరీ తోయిబా అధ్యక్షుడు హఫీజ్‌నుంచి ట్వీట్లు వచ్చాయనడంతో దేశవ్యాప్తంగా విద్యార్థిలోకం భగ్గుమంది. నిజానికి కన్హయకుమార్ ఆర్థికంగా వెనుకబాటు కుటుంబం నుంచి వచ్చారు. అతని తల్లి అంగన్‌వాడీ కార్యకర్త, నెలకు రూ. 3,500 రూపాయలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఆమె సంపాదనకు పెద్దకొడుకు కొంచెం సాయపడుతున్నాడు. కుమార్ తండ్రి గత ఏడేళ్లుగా పక్షవాతంతో మంచాన ఉన్నాడు. ఇదీ అతని నేపథ్యం. ఇలాంటి దుర్భర జీవితం నుంచి వచ్చి దేశరాజధానిలో కేంద్ర వర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఎన్నికవడం బహుశ ప్రత్యర్థులకు గుబులు పుట్టించడంతో అతను వేర్పాటువాదానికి అనుకూలంగా నినాదాలు ఇచ్చాడని, వారితో ట్విటర్‌లు ఉన్నాయని, దేశ పతాకాన్ని అవమాన పరిచారని చట్టంలోని సెక్షన్ 124 ప్రకారం దేశద్రోహం కేసు నమోదు చేశారని విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై మంత్రులు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు వ్యాఖ్యలు రెచ్చగొట్టే విధంగా, ఉన్నాయని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. వారికి మద్ధతుగా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ వర్సిటీ సందర్శనానికి వచ్చిన సందర్భంలో ఏబీవీపీ కార్యకర్తలు ఆయనకు వ్యతిరేకంగా నల్లజెండాలు ఊపారు. దీనికి ప్రతిస్పందించిన గాంధీవారి భావప్రకటనా స్వేచ్ఛకు సంతోషిస్తున్నా... మిగతావారికి మాత్రం ఎందుకు లేదని, సూటిగా ప్రశ్నించారు.

ఈ నెల 15న, సోమవారం కుమార్‌ను కోర్టులో ప్రవేశ పెట్టనున్న సందర్భంలో విద్యార్థులు, ఆచార్యులు కోర్టు ప్రాంగణానికి చేరుకోగా లాయర్లుగా నల్లకోట్లు వేసుకొని ఉన్నవారంతా విద్యార్థులను, ప్రొఫెసర్లను తీవ్రంగా గాయపరచారు. ఈ దారుణాన్ని నమోదు చేస్తున్న విలేకర్లను కూడా వారు వదలలేదు. దాదాపు 8 మంది విలేకరులు ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డామని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన జరుగుతుండగా పోలీసులంతా ప్రేక్షక పాత్ర వహించారని ప్రత్యక్ష సాక్షుల కథనం. కోర్టు కన్హయకుమార్‌కు రిమాండును మరోరెండు రోజులు పొడిగించింది. రాజ్‌నాథ్‌సింగ్ అత్యుత్సాహంగా ప్రకటించిన వేర్పాటు వాద సంస్థ వ్యవస్థాపకుడు హఫీజ్ ట్వీట్లు నకిలీవని పోలీసులు తేల్చారు. అంతేకాకుండా హఫీజ్ కూడా నేనెప్పుడూ వారికి ట్వీట్లు చేయలేదని నాపేరుతో వెబ్‌సైట్ నడిపారని ఆయనే ఒక వీడియోను విడుదల చేయడం విశేషం. దీంతో ప్రభుత్వం కావాలనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థను, విద్యార్థులను వేధింపులకు గురిచేస్తోందని వాపోతున్నారు. దీనిపై ఢిల్లీ ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించింది.

## కోర్టులో కన్హయపై దాడి



ఈనెల 17న కన్హయకుమార్‌ను మళ్లీ కోర్టుకు తీసుకువచ్చారు. అంతకు ముందు కోర్టు పరిస్థితి పునరావృతం అయ్యింది. ఆందోళనాకారుల గుంపు కర్రలు, రాళ్లతోఅతనిపై దాడికి ఉపక్రమించారు. అతనిని రక్షించేందుక పోలీసులు ప్రయత్నిస్తుండటంతో వారిపై బ్లేడులతో దాడి చేశారు. జడ్జితో సహా జర్నలిస్టులను, లాయర్లను,పోలీసులను కోర్టురూం లోపెట్టి గడియ పెట్టి భయోత్పాదం సృష్టించారు. ఈ సమాచారం అందుకున్న సుప్రీం కోర్టుకు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే కమీషన్‌ను ఏర్పాటుచేసి 10 నిముషాల్లో అక్కడి పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని కోరింది. కోర్టుకు వెళటానికి సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్ రాజకీయపార్టీకి చెందినవాడిగా వెళ్లటానికి సందేహించారు. అయినా సుప్రీం కోర్టు వెళ్లమని కోరటంతో కపిల్‌సిబాల్, సీనియర్ న్యాయవాదులు రాజీవ్ ధావన్, దుష్యంత్ దేవ్, ఏడీఎన్‌రావు, అజిత్ సిన్హా , హరిన్ రావల్‌లతో కూడిన బృందం బుధవారం 3.23 గంటలకు పాటియాల కోర్టుకు వెళ్లింది. మమ్మల్ని కూడా తీవ్రంగా దుర్భాషలాడి, కొట్టారని కమిషన్ సభ్యులు కోర్టుకు విన్నవించారు. పోలీసులు తమ భాద్యతను నిర్వహించలేదని,ఆ గుంపు రక్షణ వలయాన్ని చేధించుకొని వచ్చి పూలకుండీలను విసిరారని,అక్కడంతా ఇదేవాతావరణం ఉందని సుప్రీంకోర్టు విన్నవించింది. నిందితుడు కన్హహకుమార్ ప్రాణానికి,భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని, అతన్ని రక్షించడానికి పోలీసులకు లేదని స్పష్టం చేసింది. దాంతో నిందితుడి భద్రతకు ఢిల్లీ పోలీసు కమీషనర్ బాధ్యత వహించాలని కోర్టు స్పష్టం చేసింది. కమిటీ ఇచ్చిన నివేదికను సాక్ష్యంగాపరిగణిస్తామని కూడా ధర్మాసనం పేర్కొంది.

### కోర్టులో కన్హయకుమార్ వాంగ్మూలం

నేను భారతీయుడ్ని రాజ్యాంగం, న్యాయవ్యవస్థపై నాకు పూర్తి నమ్మకం ఉందని జేఎన్‌యూ విద్యార్థి యూనియన్ నాయకుడు కన్హయకుమార్ తెలిపారు. నేను నేరం చేసానని ఏదైనా ఆధారం ఉంటే నన్ను జైలుకు పంపండి. నాపై ఎలాంటి ఆధారం లేకుండా మీడియాలో నాపై దుష్ప్రచారం జరగటం నాకు బాధ కలిగిస్తోందని వాగ్మూలం ఇచ్చారు.

**బాక్సు ఐటంలు**

**నేను భారతీయుడ్ని**

**నా దేశాన్ని ప్రేమిస్తున్నాను**

**రాజ్యాంగంపై నమ్మకముంది**



### నేను వాదిస్తా : ప్రశాంత్ భూషణ్

జేఎన్‌యూ అధ్యక్షుడు కన్హయ కుమార్ దేశద్రోహం కేసును వాదించడానికి తాను సిద్ధమని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తెలిపారు.

### కన్హయను విడుదల చేయాలి : శత్రుఘ్నసిన్హా

దేశద్రోహం నేరంపై అరెస్టు చేసిన జేఎన్‌యూ విద్యార్థినేత కన్హయ్యను తక్షణం విడుదల చేయాలని బీజేపీ ఎంపీ శత్రుఘ్నసిన్హా కోరారు. కన్హయ్యను త్వరలో విడుదల కోసం ప్రార్థనలు చేస్తున్నానని ఆయన చెప్పారు.






### నోబుల్ విజేతతో సహా 86 మంది
## విద్యావేత్తల ఖండన

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) విద్యార్థుల ఆందోళనకు ప్రపంచ దేశాల నుంచి మద్దతు లభిస్తోంది. నోమ్‌చామ్‌స్కీ, నోబుల్ బహుమతి గ్రహీత ఒర్హాన్ పముక్‌తోసహా ప్రపంచంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు, రచయితలు విద్యార్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యార్థి నాయకుడిని దేశద్రోహం కేసులో అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిష్టాత్మకంగా పేరొందిన ప్రపంచ యూనివర్సిటీల నుంచి 86 మంది విద్యావేత్తల సంతకాలతో కూడిన ప్రకటన జేఎన్‌యూ వర్సిటీ ఘటనలను తీవ్రంగా ఖండించింది. న్యాయపాలన అందిస్తామన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వదేశంలోనూ, విదేశాల్లోనూ పదేపదే చెప్పారనీ, వాటినన్నింటినీ మోడీ ప్రభుత్వం మర్చిపోయిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా ప్రోగ్రామ్స్ డైరెక్టర్ తారారావు పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ ఆత్మహత్య మరువక ముందే మరో విద్యార్థి దేశద్రోహంకేసులో విచారణ ఎదుర్కోవటంతో దేశ, విదేశాల్లో చర్చనీయాంశమైంది. వర్సిటీల్లో రాజకీయ జోక్యం మితిమీరి పోయిందని విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం

వర్సిటీ క్యాంపస్‌లో పోలీసు చర్యపై జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు వర్సిటీ అధికారులకు నోటీసులు జారీ చేసింది. జేఎన్‌యూలో జ్యాతివ్యతిరేక నినాదాలు తర్వాత దేశద్రోహం ఆరోపణలపై జేఎన్‌యూ విద్యార్థి సంఘం అధ్యక్షుడు కన్హయకుమార్ అరెస్టు, తదనంతరం పరిణామాలపై మీడియాలో వచ్చిన వార్తలు చూసి సుమోటోగా జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు పంపింది. దేశద్రోహం కేసులు తప్పుడవని కమిషన్ స్పష్టం చేసింది. రెండు వారాల్లో దీనిపై సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ ప్రభుత్వ సీఎస్, ఢిల్లీ పోలీసు కమిషనర్, వర్సిటీ రిజిస్ట్రారులను ఆదేశించింది.

### పాత్రికేయులపై దాడి నివేదిక కోరిన ప్రెస్‌కౌన్సిల్

**బెల్గాం :** పాటియాలా ఉన్నత న్యాయస్థానంలో పాత్రికేయులపై దాడి గురించి స్వయంగా విచారణ చేపడుతున్నట్లు ద ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) తెలిపింది. వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తున్న పాత్రికేయులపై దాడులు ఆమోదయోగ్యం కావని పీసీఐ ఛైర్మన్ చెప్పారు. జేఎన్‌యూ విద్యార్థినేత కన్హయ కుమార్ కేసు విచారణ సమయంలో కొందరు వ్యక్తులు న్యాయవాది దుస్తుల్లో జర్నలిస్టుపై దాడి చేసిన ఘటనలో పీసీఐ ఢిల్లీ పోలీసుల నివేదిక కోరింది.




### లాయర్ల దాడిపై జర్నలిస్టుల నిరసనలు

జర్నలిస్టులపై న్యాయవాదుల దాడిపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీలో జర్నలిస్టులపై న్యాయవాదులు దాడి చేసి కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు నిరసనలు తెలిపారు. ర్యాలీ, ప్రదర్శనలు, నిర్వహించారు. పాటియాలా హౌస్‌కోర్టు కాంప్లెక్స్‌లో జర్నలిస్టులపై దాడిచేసిన న్యాయవాదులపై చర్య తీసుకోవాలని డిమాండు చేస్తూ కలం వీరులు ప్రదర్శన చేశారు. సేవ్ జర్నలిస్టులు, సేవ్ ఫ్రీడం, సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేశారు. జర్నలిస్టులపై దాడి చేసిన గుండాలపై చర్య తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. భావప్రకటనా స్వేచ్ఛను పరిరక్షించాలని డిమాండు చేశారు.



### ఉప ప్రణాళిక నిధులను
# సక్రమంగా వినియోగించాలి
### మంత్రి రావెల కిషోర్ బాబు

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** రాష్ట్రంలోని 13 జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఎస్.సి., ఎస్.టి.ఉప ప్రణాళిక నిధులను సక్రమంగా వినియోగించాలని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్ బాబు మునిసిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గత సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో 13 జిల్లాలకు చెందిన మునిసిపల్ ఇంజనీర్లతో జరిగిన సమావేశంలో ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధికి, సంక్షేమానికి వెచ్చిస్తున్న నిధుల వినియోగం, చేపట్టిన పనులపై ఆయన సమీక్షించారు. మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లలోని ఎస్.సి.,ఎస్.టి.ల కాలనీలలో అంతర్గత, అనుసంధాన రహదారులు అభివృద్ధికి రూ.600 కోట్లు రాష్ట్ర పురపాలక శాఖకు ఉప ప్రణాళికల కింద కేటాయించినట్లు మంత్రి తెలిపారు. అలాగే గ్రామాల్లోని ఎస్.సి.కాలనీల రహదారుల అభివృద్ధికి రూ1,200 కోట్లు, ఎస్.టి.కాలనీలో రహదారుల అభివృద్ధికి రూ. 200 కోట్లు ఆయా ఉప ప్రణాళికల కింద పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించినట్లు చెప్పారు. ఎవరికి కేటాయించిన నిధులను వారికే వినియోగించాలన్నారు. ప్రధానంగా ఎస్.సి.,ఎస్.టి.ల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వారికి అవసరమైన కనీస సదుపాయాలు తాగునీరు, విద్యుత్, రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ హాల్స్ తదితరాలను కల్పించాలన్నారు. నిధుల దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా చేపట్టిన పనులు, నిధుల వినియోగంపై థర్డ్ పార్టీతో తనిఖీ చేయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ముందుగా మునిసిపాలిటీలలో ఎస్.సి., ఎస్.టి. జనాభా ఎక్కువగా ఉన్న మురికివాడలను గుర్తించాలన్నారు. ఆ ప్రాంతాలలో చేపట్టే కనీస సదుపాయాలు ఏమిటి, ఎంత ఖర్చువుతుంది అన్న వివరాలకు వచ్చే నెల 31లోగా అందజేయాలన్నారు. ఆ వివరాల ఆధారంగా 2016-17 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో తగిన నిధులను కేటాయిస్తామన్నారు. ఎస్.సి.,ఎస్.టి. ఉప ప్రణాళిక చట్టాన్ని 2013లో ఆంధ్రప్రదేశ్ తీసుకు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. చట్ట పరిధికి లోబడి పనులు జరగాలని, నిధులు వెచ్చించవలసి ఉంటుందన్నారు. ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధికి, సంక్షేమానికి కేటాయించిన నిధులు ఇతర కార్యక్రమాలకు వెచ్చించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎస్.సి., ఎస్.టి.లకు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇతరులకు అమలు చేస్తున్న కార్యక్రమాలకు మధ్య అంతరాలు ఏర్పడుతున్నాయన్నారు. ఆ అంతరాలను అధిగమించేందుకు ఎస్.సి.,ఎస్.టి.ల కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని చెప్పారు. అక్షరాస్యతను పెంచగలిగితే అంతరాలను అధిగమించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉప ప్రణాళిక కింద విడుదల చేసిన నిధులు ఏ పనులకు వినియోగించినదీ, ఎంత వినియోగించినదీ ప్రజలకు తెలిసేలా ఆయా ప్రాంతాలలో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు, నిధుల విషయంలో జవాబుదారీతనం, పారదర్మకత కనపడాలన్నారు. సమావేశంలో గుంటూరు నగర పాలక సంస్థ ఎస్.ఇ. శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇంజనీర్లు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కిషోర్‌బాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు త్వరలో 2015 పి.ఆర్.సి.సి అమలు చేయునున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడును కలిసి చర్చించనున్నట్లు తెలిపారు.

### విజయవాడ- చెన్నై.. నడికుడి - శ్రీకాళహస్తి
# రైలు మార్గాల అనుసంధానం
- కనిగిరి- సింగరాయకొండ మార్గానికి పచ్చజెండా
- రైల్వే బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి- శ్రీకాళహస్తి మార్గంలోని కనిగిరి నుంచి సింగరాయకొండకు కొత్త లైను మంజూరుకు రైల్వే బోర్డు సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతో ముఖ్యమైన రెండు రైల్వే లైన్ల అనుసంధానానికి మార్గం సుగమం కానుంది. విజయవాడ-చెన్నై లైన్‌కు ప్రత్యామ్నాయంగా నిర్మాణం చేపట్టిన నడికుడి-శ్రీకాళహస్తి లైను పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ మార్గం అందుబాటులోకి వస్తే గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. నడికుడి నుంచి శావల్యాపురం, వినుకొండ, గుండ్లకమ్మ, దర్శి, పొదిలి కనిగిరి, రాపూరు, వెంకటగిరి మీదుగా శ్రీకాళహస్తి వరకు ఈ లైను నిర్మించనున్నారు. కనిగిరి నుంచి సింగరాయకొండ వరకు కొత్త మార్గం నిర్మిస్తే విజయవాడ- చెన్నైలైన్‌తో అనుసంధానం అవుతుంది. నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో రాకపోకల సమస్యలు ఏర్పడితే.. కనిగిరి నుంచి సింగరాయకొండ మీదుగా మళ్లించే అవకాశం ఉంటుంది. విజయవాడ-చెన్నై మార్గంలో ఇబ్బందులు తలెత్తినపుడు.. సింగరాయకొండ నుంచి కనిగిరి మీదుగా శ్రీకాళహస్తి-నడికుడి మార్గానికి మళించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

***సరకు రవాణా వేగవంతం :*** కనిగిరి నుంచి సిగరాయకొండ వరకు కొత్త రైలు మార్గం నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై రైల్వేబోర్డు కొద్దిరోజులక్రితం సానుకూలంగా స్పందించింది. ఆ మార్గానికి ఆమోదం తెలిపిన నేపథ్యంలో వచ్చే బడ్జెట్‌లో ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ కొత్త మార్గాన్ని నిర్మాణం చేయడం ద్వారా ప్రయాణికుల రవాణాతో పాటు ముఖ్యంగా సరకు రవాణాకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పలు ప్రాంతాల నుంచి గ్రానైట్ రాయి కృష్ణపట్నం, చెన్నై పోర్టుల ద్వారా ఎగుమతి అవుతోంది. ఈ ప్రాంతంలో రైలు మార్గం లేకపోకడంతో రోడ్డుమార్గం ద్వారానే తరలిస్తున్నారు. కనిగిరి దగ్గర్లో ఉన్న సిగరాయకొండ (విజయవాడ-చెన్నైమార్గం)కు రైలు మార్గం ఉంది. కనిగిరి నుంచి కొత్త ట్రాక్ నిర్మాణం చేస్తే గ్రానైట్, ఇతరు సరకు రవాణా సులభతరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే చీమకుర్తి నుంచి ఈ లైన్ ప్రతిపాదిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్న అభిప్రాయాలు విన్పిస్తున్నాయి. కనిగిరి నుంచి సిగరాయకొండ వరకు దాదాపు 56 కి.మీ మేర కొత్త లైన్ నిర్మించాల్సి ఉంటుంది.

# అమరావతిలో అంబేద్కర్ స్మృతిచిహ్నాం
- 10 ఎకరాల్లో ఏర్పాటు
- ఏడాది పొడవునా 125వ జయంతి ఉత్సవాలు : రావెల

**రాజధాని ప్రతినిధి :** హైదరాబాద్ : రాష్ట్ర నూతన రాజధాని అమరావతిలో పదెకరాల్లో అంబేద్కర్ స్మృతి చిహ్నం ఏర్పాటు చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రావెల కిశోర్‌బాబు చెప్పారు. గత ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాల నిర్వహణపై సదస్సు నిర్వహించారు. సమావేశంలో మంత్రి రావెల మాట్లాడుతూ అంబేద్కర్ 125వ జయంతిని ఏడాది పొడవునా నిర్వహించేందుకు కేంద్రం రూపొందించిన ప్రణాళికను రాష్ట్రంలోనూ అమలు చేయడానికి అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకుంటామని చెప్పారు. వాటిపై మంత్రివర్గంలో చర్చించి ఉత్సవాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఆ వర్గాల సంక్షేమానికే ఖర్చు చేస్తామని వివరించారు. 2018కి రాష్ట్రంలో అన్ని దళితవాడలు, గిరిజన గూడేలకు రహదారులు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఎస్సీల ఆర్థిక స్వావలంబనకు 2015-16లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.వెయ్యి కోట్లను రుణంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 2015-16 బడ్జెట్లో రూ.257 కోట్లు కేటాయించామని వివరించారు.

# రూ. 13,600 కోట్ల రుణాల పునర్వ్యస్థీకరణ

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** ప్రభుత్వ రంగ ఆంధ్రాబ్యాంక్ డిసెంబర్ ఆఖరు నాటికి రూ. 13,643.51 కోట్ల మేర రుణ భారం ఉన్న 190 ఖాతాలను పునర్వ్యవస్థీకరించింది. వీటిలో చాలా వరకు ఖాతాదారులు రూ.25 కోట్ల పైగా రుణాలు పొందినట్లు ఆర్థిక పనితీరు నివేదికలో బ్యాంకు గురువారం వెల్లడించింది. రూ.1 కోటి మించి..రూ.25 కోట్ల కన్నా తక్కువ రుణాలు ఉన్న ఖాతాల సంఖ్య 48 ఉన్నాయని, వీటి మొత్తం విలువ రూ.378 కోట్లుగా ఉంటుందని బ్యాంకు తెలిపింది. రూ.1 కోటి కన్నా తక్కువ రుణ భారం ఉన్న ఖాతాలు 53 ఉన్నాయని, వీటి మొత్తం విలువ రూ. 19. 51 కోట్లని పేర్కొంది. డిసెంబరు త్రైమాసికంలో దాదాపు రూ.691 కోట్ల మేర రుణాలు నిరర్థకంగా (ఎన్‌పీఏ)మారాయని బ్యాంకు తెలిపింది. విలువ, పరిమాణ పరంగా పరిశ్రమలకిచ్చిన (90 ఖాతాలు..రూ. 12,368 కోట్లు) పునర్వ్యవస్థీకరించినట్లు ఆంధ్రా బ్యాంకు తెలిపింది. ఆ తర్వాత లఘు, చిన్న, మధ్య తరహా సంస్థలు (61 ఖాతాలు, రూ.1,097 కోట్లు), వ్యవసాయ రుణాలు (24 ఖాతాలు, రూ.177 కోట్లు) ఉన్నాయి. భారీగా పెరిగిపోయిన మొండి బకాయిలకు కేటాయింపుల కారణంగా డిసెంబరు త్రైమాసికంలో ఆంధ్రా బ్యాంకు నికర లాభం ఏకంగా 83 శాతం క్షీణించి రూ.34 కోట్లకు పడిపోయింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

# మనసు దోచే బైకుల ప్రదర్శన


క్యా సీన్‌హై...




అరె.. బైక్ ఉందా..ఊడిందా






బైక్ షో ముఖద్వారం


మస్త్ మస్త్..బైకులు

**ఇండియన్ బైక్ వీక్-2016**

**పనాజీ :** గోవాలో గత శుక్రవారం 'ఇండియన్ బైక్ వీక్-2016' ఉత్సాహంగా ప్రారంభమైంది. వివిధ కంపెనీలకు చెందిన పలు రకాల బైక్‌లు ఈ షోలో కనువిందు చేయనున్నాయి. ఆయా కంపెనీలు కొత్తగా మార్కెట్లో విడుదల చేసిన బైక్‌లు, కొత్త ఆవిష్కరణలు కూడా ఈ షోలో చోటుచేసుకోనున్నాయి. బైక్ ప్రియులకు ఈ షో అద్భుత అవకాశమని, అన్ని కంపెనీల లేటెస్ట్ బైక్‌లు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ బైక్‌ల కంపెనీ హార్లీ డేవిడ్‌సన్ సంస్థ బైక్ షో సందర్భంగా తమ కంపెనీ బైక్‌లతో ర్యాలీ నిర్వహించింది. ఇందులో ఆ సంస్థ ఉద్యోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నాయి. పలు కంపెనీలు అధునాతన బైక్‌లను ఈ షోలో ప్రదర్శించాయి.


జోరుగా... బైక్ ర్యాలీ



జెండా ఊగింది.. బైక్ కదిలింది


మనిషి మోడల్‌లో బైక్


బైక్‌పై భామ




# లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో సచిన్ జీవిత చరిత్ర




**న్యూఢిల్లీ :** ఇప్పటికే పుస్తక ప్రపంచంలో అనేక రికార్డులను కొల్లగొట్టిన మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆత్మకథ 'ప్లేయింగ్ ఇట్ మై వే' మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. తాజాగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో ఆ పుస్తకానికి స్థానం దక్కింది. అమ్మకాల్లో ఈ పుస్తకం టాప్‌లో నిలవడంతో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. అటు ఫిక్షన్, ఇటు నాన్ ఫిక్షన్ కేటగిరీలలో ప్లేయింగ్ ఇట్ మై వే తనదైన ముద్రను వేసింది. రూ.899 కవర్ పేజీ ధర కల్గిన సచిన్ ఆత్మకథ ఇప్పటివరకూ రిటైల్‌గా రూ. 13.51 కోట్లను వసూలు చేయడం మరో విశేషం. నవంబర్ 6, 2014వ సంవత్సరంలో సచిన్ ఆత్మకథ విడుదలైన సంగతి తెలిసిందే. సచిన్ ఆత్మకథను హచిటే ఇండియా సంస్థ ప్రచురించింది. ఈ పుస్తకం విడుదలకు ముందే 1,50,289 కాపీల మేర ఆర్డర్లను దక్కించుకుని పలు రికార్డులను బ్రేక్ చేసింది. ఈ క్రమంలోనే 'ఆపిల్' వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ జీవితచరిత్ర రికార్డును వెనక్కునెట్టడంతో పాటు, డాన్ బ్రౌన్ ఇన్ ఫెర్నోనో, జేకే రోలింగ్ క్యాజువల్ వేకెన్సీ తదితర పుస్తకాల రికార్డును సచిన్ ఆత్మకథ అధిగమించింది.

# షేన్‌వార్న్‌ను కరిచిన అనకొండ



**మెల్‌బోర్న్:** టీవీ రియాల్టీ షోలో దిగ్గజ క్రికెటర్ షేన్‌వార్న్‌ను అనకొండ కరిచింది. 'ఐయామ్ ఎ సెలబ్రిటీ... గెట్ మి అవుట్ హియర్' అనే కార్యక్రమంలో పాల్గొంటున్న వార్న్‌ను అనకొండ తలపై కరిచింది. అయితే ఇది విషరహితమైన సర్పం కావడంతో పెద్ద ప్రమాదం ఏమీ జరగలేదు షోలో భాగంగా వివిధ రకాల కీటకాలతో కూడిన బాక్స్‌లలో తల ఉంచిన వార్న్...అనకొండ బాక్స్ దగ్గరికి రాగా, వాసనను గుర్తించిన పాము దాడి చేసింది. అప్పటికే వార్న్‌ను వ్యాఖ్యాత హెచ్చరించినా... ధైర్యంగా దగ్గరికి వెళ్లబోయిన క్రికెటర్‌పై ఒక్కసారిగా పాము దూసుకొచ్చింది. విషం లేకపోయినా దాని కాటు పడితే...అది ఒకేసారి వంద ఇంజెక్షన్‌లతో గుచ్చినంత నొప్పి కలిగిస్తుంది.

# శ్రీలంక ట్వంటీ 20 కెప్టెన్‌గా మలింగా



**కొలంబో :** భారత్‌లో వచ్చే నెలలో జరిగే వరల్డ్ టీ 20లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగే శ్రీలంక క్రికెట్ జట్టుకు లసిత్ మలింగా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు శ్రీలంక క్రికెట్ సెలక్షన్ కమిటీ ఆసియాకప్‌తో పాటు, వరల్డ్ ట్వంటీ 20 జట్టును తాజాగా ప్రకటించింది. ఈ రెండు టోర్నీలకు మలింగానే కెప్టెన్‌గా ఉండనున్నాడు. కొంతకాలంగా గాయంతో జట్టుకు దూరమైన మలింగా.. ప్రధాన సిరీస్‌లైన న్యూజిలాండ్ సిరీస్‌తో పాటు భారత్ పర్యటనలో పాల్గొనలేదు. కాగా, గాయం నుంచి పూర్తిగా కోలుకున్న మలింగా ఫిట్ నెస్‌ను నిరూపించుకోవడంతో జట్టుకు అందుబాటులోకి వచ్చాడు. మలింగాతో పాటు నువాన్ కులశేఖర, రంగనా హెరాత్‌లు కూడా జట్టులో స్థానం సంపాదించారు. శ్రీలంక వరల్డ్ ట్వంటీ 20 జట్టు ఇదే లసిత్ మలింగా(కెప్టెన్), ఏంజిలో మాథ్యూస్(వైస్ కెప్టెన్), దినేష్ చండిమాల్, తిలకరత్న దిల్షాన్, నిరోషన్ డిక్ వెల్, షెహన్ జయసూరియా, మిలిందా సిరివర్దనే, దాసున్ షనాకా, చమర కపుగెదరా, నువాన్ కులశేఖర, దుష్మంత్ చమీరా, తిషారా పెరీరా, సేననాయకే, రంగనా హెరెత్, జెఫ్రీ వాండర్సే.

# లంకపై భారత మహిళా జట్టు విజయం



**రాంచీ :** ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత మహిళల జట్టు... శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 6 వికెట్లతేడాతో విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. జేఎస్‌సీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో... టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన లంక 50 ఓవర్లలో 9 వికెట్లకు 178 పరుగులు చేసింది. సురంగిక (43 నాటౌట్), ప్రసాదిని (37), సిరివర్దనే (19), కౌసల్య (18) రాణించారు. భారత బౌలర్ల ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన లంకేయులు భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యారు. దీప్తి శర్మ 4 వికెట్లు తీసింది. తర్వాత భారత్ 43.1 ఓవర్లలో 4 వికెట్లకు 179 పరుగులు చేసింది. కెప్టెన్ మిథాలీ (53 నాటౌట్), మందన (46), హర్మన్‌ప్రీత్ కౌర్ (41), తిరుష్ కామిని (26)లు చెలరేగారు. మందన, కామిని తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించి శుభారంభాన్నిచ్చారు. సుగందిక కుమారి 4 వికెట్లు పడగొట్టింది. దీప్తికి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.


# 2016, 17ల్లో 7.5 శాతం వృద్ధి

**న్యూఢిల్లీ :** భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 2016, 2017 సంవత్సరాల్లో 7.5 శాతం ఉంటుందని రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి మూడీస్ గురువారం విడుదల చేసిన నివేదికలో ఈ అంశాలు వెల్లడించింది. బ్యాంకుల మొండిబకాయిలు కార్పొరేట్ రుణ భారాలు పెరుగుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిని ద్రవ్యోల్బణం సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ ఆర్థిక వ్యవస్థకు సవాళ్లను విసరవచ్చు. అయితే వినియోగ వ్యయాలు పటిష్టంగా ఉండడం దేశ ఆర్థిక వ్యవస్థకు సానుకూలం. ప్రభుత్వ ఆదాయ-వ్యయాలు మధ్య వ్యత్యాసమైన ద్రవ్యలోను వచ్చే ఏడాది జీడీపీలో 3.5 శాతానికి కట్టడి చేయడానికి ప్రభుత్వం తన వ్యయాల్ని తగ్గించుకునే అవకాశం ఉంది.. అని మూడీస్ విశ్లేషించింది. కాగా, 2016-17లో భారత వృద్ధి రేటు 7.4 శాతంగా ఉండవచ్చని పారిస్ కేంద్రంగా పనిచేస్తున్న ఆర్థిక విశ్లేషణా సంస్థ ఓఈసీడీ (ఆర్గనేజేషన్ ఫర్ ఎకనమిక్ కార్పొరేషన్ అండ్ డెవలప్‌మెంట్) అంచనా వేసింది. మూడు నెలల క్రితం అంచనా 7.3 శాతం కాగా, దీనిని తాజాగా ఆ సంస్థ సవరించి పెంచింది. సంవత్సరాల పరంగా చూస్తే 2016లో 7.4 శాతం, 2017లో 7.3 శాతం వృద్ధి నమోదవుతుందని తెలిపింది. చైనా వృద్ధి రేటు ఈ రెండేళ్లలో వరుసగా, 6.5 శాతం, 6.2 శాతంగా పేర్కొంది.


పదవి ఒకరిది.

# పెత్తనం వేరొకరిది..

## కొమడవోలు పంచాయితీలో ప్రజల ఇక్కట్లు


గ్రామంలో క్షీణించిన పారిశుధ్యం

**రాజధాని ప్రతినిధి -ఏలూరు :** ఏలూరు రూరల్ మండలం కొమడవోలు గ్రామ పంచాయతీలో సర్పంచ్ పదవి అన్నదైతే పెత్తనం మాత్రం ఆయన తమ్ముడు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్మార్ట్ విలేజ్‌లకు ప్రాధాన్యత ఇవ్వటంతో ఏలూరు శాసనసభ్యులు బడేటి కోట రామారావు (బుజ్జి) కూడా ఇటీవల జనచైతన్య యాత్రలు నిర్వహించి గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అయితే కొమడవోలు పంచాయతీలో మాత్రం పరిస్థితి విచిత్రంగా తయారైంది. సమస్యలను వివరించుకోవడానికి గ్రామ సర్పంచ్‌ని సంప్రదిస్తే అంతా తమ్ముడే చూసుకుంటున్నాడని, ఆయననే కలవండనే సమాధానం వస్తుందంటున్నారు. గ్రామంలోని పారిశుధ్యం, తాగునీరు, పింఛన్, ఇంటిపన్నులు, కుళాయి పన్నుల విషయంలో తలెత్తిన సమస్యలను పై గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం పరిధిలోని మార్కెట్ యార్డ్ సమీపంలోని వివి నగర్ ప్రాంతానికి చెందిన వినుకొండ సమాధానం అనే మహిళకు చెందిన ఇంటి పన్ను వివాదమే దీనికి తాజా ఉదాహరణ. గ్రామ పంచాయతీ పాలక వర్గంలోని ఒక మెంబరే స్వయంగా గ్రామ పంచాయతీ కార్యాలయం గుమస్తాను నిలదీశారు. వినుకొండ సమాధానం అనే మహిళకు ఇంటి పన్ను కట్టించుకుని రెండు సంవత్సరాలైనా ఆమెకు రసీదు ఇవ్వకపోవడంపై మెంబర్ బాబ్జి గ్రామ పంచాయతీ పరిపాలన తీరును దుయ్యబట్టారు. గ్రామంలో రోడ్లన్నీ కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నామని, మురుగునీరు పారక ఎక్కడి కక్కడే నిలిచిపోయి దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీంద్రబాబు సమయపాలన పాటించకపోవడం వల్ల తమ గోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని గుమస్తాల వద్ద వెళ్లబోసుకోవలసి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు.



పెచ్చులూడుతున్న రక్షిత నీటి ట్యాంకు

జన్మభూమి కమిటీ ఆధ్వర్యంలో

# మాదేపల్లిలో రూ. 30 లక్షల అభివృద్ధి పనులు

## ఎమ్మెల్యే చింతమనేని సహకారం - టీడీపీ గ్రామ అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ వెలడి


ఎమ్మెల్యే చింతమనేని


మాదేపల్లి టిడిపి అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ

**రాజధానిప్రతినిధి -ఏలూరు రూరల్**

దెందులూరు నియోజక వర్గ పరిధిలోని మాదేపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ ఆధ్వర్యంలో జన్మభూమి కమిటీ సభ్యుడు, టీడీపీ నాయకుడు చింతపల్లి ఇమ్మానియేలు రాజధాని వార్తలు ప్రతినిధికి వివరించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామ పరిధిలోని 500 ఎకరాల ఆయకట్టు రైతాంగానికి మోటార్ల ద్వారా సాగునీరు అందించి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రైతాంగానికి చేదోడు వాదోడుగా నిలిచారన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.30 లక్షల రూపాయల నిధులు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామంలో అర్హులైన 565 మందికి ప్రతినెలా రూ. 6 లక్షల 15 వేల రూపాయలు పింఛను అందిస్తున్నామన్నారు. రుణమాఫీ పథకంలో భాగంగా గ్రామంలోని 267 మంది రైతులకు రూ.81,42,737లు రుణ మాఫీ చేశారని తెలిపారు. గ్రామంలోని డ్వాక్రా సంఘాలకు మొదటి విడతగా రూ.32,58,800 అందించారన్నారు. దీపం పథకం కింద గ్రామంలోని 250 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్‌లు అందించినట్లు చెప్పారు. 2014-16కి గ్రామంలో ఎస్సీ,ఎస్టీలకు రూ.34 లక్షల 50 వేల రూపాయలు రుణాల రూపేణా అందించినట్లు తెలిపారు.

వీటితో పాటు వ్యక్తిగత మరుగుదొడ్లకు రూ.8 లక్షల 64 వేలు మంజూరయ్యాయన్నారు. గ్రామంలో అర్హులైన వారికి 150 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం చేసినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. గ్రామ అభివృద్ధికి మాదేపల్లి తెలుగుదేశం పార్టీ కమిటీ, పార్టీ మండల అధ్యక్షులు నేతల రవి, పార్టీ ఉపాధ్యక్షులు మారెడ్డి రాఘవయ్య, మాజీ జెడ్పీటీసీ గుత్తా కాశీబాబు, ఎంపిటీసీ నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి కృష్ణారావు, పార్టీ ఉపాధ్యక్షులు మారుమూడి నారాయణరావు, మండల కమిటీ సభ్యురాలు పసుపులేటి రమణ, బ్యాంక్ డైరెక్టర్ వాడపల్లి రామారావు సమిష్టి కృషితో పాటు ఎమ్మెల్యే పూర్తి సహాయ సహకారాలతో గ్రామ టీడీపీ కార్యకర్తలు, అభిమానుల భాగస్వామ్యంతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు బాలకృష్ణ వివరించారు.

# సరళ పంట బీమాతో రైతుకు ధీమా

## జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చలసాని ఆంజనేయులు

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** పంట బీమా పథకాన్ని సరళతరం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు చలసాని ఆంజనేయులు తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ప్రతికూల పరిస్థితుల్లో బీమా పథకాన్ని సరళీకృతం చేసి ప్రకటించిన ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృష్ణాజిల్లా రైతాంగం, కౌలు రైతుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన అంశమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసి రైతుల సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారన్నారు. పంట నష్టపోయిన రైతులకు వ్యక్తిగతంగా భీమా సౌకర్యం కల్పిస్తే రైతులు, కౌలు రైతులు వ్యవసాయం చేయగలుగుతారని భావించి పలు దఫాలుగా ప్రధానమంత్రిని, వ్యవసాయశాఖ మంత్రితో కలిసి చర్చించడం ద్వారా ఈ ప్రకటన వెలువడిందన్నారు. బీమా మొత్తం గతంలో 5 శాతం కట్టించుకునేవారు, ఇప్పుడు బీమా మొత్తం ఖరీఫ్‌లో రెండు, రబీలో 1.5 శాతానికి కుదించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రతి రైతు కట్టే బీమా ప్రీమియం తగ్గిందని, నష్టపోతే వచ్చే మొత్తం కూడా 15 రోజుల్లోపు 25 శాతం, మిగతా మొత్తాన్ని మరికొద్ది రోజుల్లో ఇస్తామన్నారు. వ్యవసాయం పనులు ప్రారంభానికి ముందే ప్రతిరైతు, కౌలు రైతు తప్పనిసరిగా భీమా తీసుకోవాలని, ప్రతి రైతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన భరోసాను ఉపయోగించుకోవాలని సూచించారు.

**బిల్డర్స్‌కు ఆహ్వానం**

విజయవాడ నుంచి కంచికచర్ల వెళ్ళే మార్గంలో 36 ఎకరాల స్థలం జాయింట్ డవలప్‌మెంట్ లేదా అమ్మకానికి, అల్ట్రా మోడల్‌టౌన్‌షిప్ (ఇండివిడ్యువల్, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ఫంక్షన్ హాల్స్) కట్టుకోవడానికి అనువుగా హైవే పక్కనే కలదు.

వివరాలకు నెం. 9676844442(రవి), 7680994755, 9440662699 సంప్రదించగలరు

Edited with the trial version of Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

# రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కారానికి పాల్పడింది

**మొదటి పేజీ తరువాయి**

నిర్మాణ ప్రాంతాలను ఖచ్చితంగా 2 మీటర్ల ఎత్తు పెంచాలని సింగపూర్ కంపెనీలు కూడా చెబుతున్నాయి. నా అంచనా ప్రకారం 6 మీటర్ల ఎత్తు పెంచాల్సి వస్తుంది. లేనట్లయితే కట్టడాలకు రక్షణ ఉండదు. లక్షా 50 వేల ఎకరాలకు మట్టిని ఎక్కడ నుంచి తెస్తారు...? వరుస బెట్టి కొండలన్నీ తొలచవలసి వస్తుంది... దీంతో అక్కడి ప్రజలు ఏమవుతారు..? పర్యావరణం దెబ్బతింటుంది..ప్రజలు కాలుష్యం బారిన పడతారు. ఊపిరితిత్తులు పాడవుతాయి... అసలు ఈ లెవలింగ్ ఖర్చుతోనే రెండు రాజధానులు కట్టవచ్చు.

ఈ ప్రాంతం నది మట్టానికి తక్కువగా ఉండటంవల్ల ఎక్కువ వర్షపాతం నమోదైనప్పుడు,భూమిలోని నీటిమట్టం పెరిగి ఊట వస్తుంది. చుట్టూ నీరు నిలిచి నిర్మాణాలకు చాలా ముప్పుగా ఉంటుంది. ఒకవేళ ఇక్కడి ప్రాంతాన్ని కొండరాళ్లతో పూడ్చి కట్టినా రాయికి రాయికి మధ్యన ఉండే ఖాళీ ప్రదేశంలో (క్యావెటీస్)లో వర్షాల్లో నీళ్లు నిలిచి ఖాళీ ప్రదేశం మరింత పెరిగే అవకాశం ఉంది. దాంతో నిర్మాణ గర్భం కుంగుతుందని శివరామకృష్ణ కమిటీ విశదీకరించింది.

**3. వరద ముంపు ప్రాంతం :** ఈ ప్రాంతంలో వరద తాకిడి ఎక్కువగా ఉంటుందని ఆ కమిటీ తేల్చింది. 2007, 2009లలో ఇక్కడ పంటలు, పశువులు బాగా దెబ్బతిన్నాయి. ప్రజలకు పునరావాస కార్యక్రమాలు చేపట్టడం చాలా కష్టమయ్యిందని కూడా కమిటీ తేల్చింది. ఆల్మట్టి నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు చూసుకుంటే కృష్ణానదిలో సుమారు 10 ఆనకట్టలు కట్టారు. నిజానికి అది చాలా పెద్ద తప్పు. దీనివల్ల నదీ నీరు సముద్రంలోకి అంతగా ప్రవేశించదు. దీంతోకూడా ప్రకృతి చాలా దెబ్బతింటుంది. గత తుఫానులకు ఏర్పడ్డ వరద నీరు శ్రీశైలం దగ్గర గట్లను దెబ్బతీయడంతో కొన్ని ప్రాంతాల్లో 9 మీటర్ల వరద నీరు 9 రోజుల వరకు వెనక్కు వెళ్లకుండా అలాగే ఉండిపోయింది. దీంతో కొండవీడు ప్రాంతంలో 15 వేల ఎకరాల ముంపునకు గురైంది. అదే వరద నీరు కృష్ణాపరివాహక ప్రాంతానికి వస్తే మనకు చాలా నష్టం కలుగుజేస్తుంది. మొన్నటి చెన్నై వర్షంలో సగం పడితే అమరావతి మొత్తం మునుగుతుంది. ఎందుకంటే రాజధాని ప్రాంతం అంతా బంధించినట్లు అయిపోతుంది. దీనికి సంబంధించి రెండు నుంచి మూడు వేల పేజీలు గల సప్లిమెంట్లను గ్రీన్ ట్రిబ్యునల్‌కు సమర్పించాము. ఖరగ్‌పూర్, కాశ్మీర్ గేట్ ఆఫ్ ఇంజనీరింగ్, నేను సొంతంగా తయారు చేసుకొన్న నోట్స్ దీనిపై విస్తృత సమాచారం ఇస్తుంది.

**ప్రశ్న : ఇవేనా ఇంకేమైనా ఉన్నాయా..?**

**జవాబు :** మరొక ముఖ్య విషయం పర్యావరణం .. అది దారుణంగా దెబ్బతింటుంది.. నది నీరు సముద్రంలోకి ప్రవేశించినప్పుడు తోక- నోరు( టెయిల్ అండ్ మౌత్ ) ఆకారంలో ఉండాలి. చేపలు గుడ్లను పెట్టేటప్పుడు మాన్‌గ్రూవ్స్ (నీటిపగుళ్లు) వాటికి సురక్షితంగా ఉంటాయి కాబట్టి చేపలు, లేదా సముద్ర జీవులు తమ సంతతిని వృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కడికక్కడ నది నీటిని నిల్వచేయడం వల్ల బాడ్ మాన్‌గ్రూవ్స్ ఏర్పడి సముద్రపునీరు నదిలోకి వస్తాయి. దీంతో మనిషి తనంతట తాను ఉపద్రవం తెచ్చుకున్నవాడవుతాడు. నిజానికి కృష్ణానదీ పరీవాహక ప్రాంతం మంగళగిరిలో కూడా ఉంది. అది మళ్లీ దిశ మార్చుకొని మళ్లీ పాత ప్రాంతంలోకి రావచ్చు. ఎందుకంటే భూమి పొరలు ఎప్పుడూ కదులుతూ ఉంటాయి.. ఒక వేళ అదే సంభవిస్తే అమరావతి ప్రాంతం ద్వీపంలా తయారవుతుంది.

**ప్రశ్న : జీవ వైవిధ్యం ఎలా ఉంటుందంటారు ?**

**జవాబు :** జల జీవరాశులు, పర్యావరణం, పక్షులు ఈ ప్రాంతంతో దారుణంగా దెబ్బతింటాయి. ఇప్పటికే సెల్ టవర్ల వల్ల పిచ్చుకలు కనిపించకుండా పోయాయి. ఇక్కడి కాకులు, జొన్న, జామ తోటల్లో ఉండే రామచిలుకలు, ఉడుములు, ఇంకా అనేక జంతుజాలం ఈ కాంక్రీట్ జంగిల్‌లో మాయమయ్యి జీవవైవిధ్యం దెబ్బతింటుంది. రాష్ట్రంలోని మరే ప్రాంతంలో లేని విధంగా రాజధాని ప్రాంతంలో 120 రకాల పంటలు పండుతాయి. మరీ ముఖ్యంగా ఫ్లోరా కల్చర్ అంటే పూల సేద్యం...ఎన్నో రకాల పూల పంటలకు అమరావతీ ప్రాంతం పెట్టింది పేరు. దీనివల్ల పుప్పొడి రేణువుల ఫలదీకరణలో అనేక కీటకాలు పాల్గొంటాయి. ఎండాకాలంలో గుబాళించే మల్లెపూలకు మరీ డిమాండు ఉంది. ఈ కాలంలో పాఠశాల పిల్లలంతా ఈ పనులకు వెళ్లి ఎంతో కొంత సంపాదిస్తారు. ఎందుకంటే పూలను తెంపటానికి పెద్దలకంటే పిల్లలే బాగా పనికి వస్తారు. పిల్లలూ..పువ్వులూ సుకుమారం కదా... మరీ ముఖ్యంగా ఇక్కడ ఔషధమొక్కలు దెబ్బతింటాయి. ప్రస్తుతం నాచురోపతీలో ఇవి ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి. సమాజపరంగా ఇవి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

**ప్రశ్న : ఇక్కడి రైతుకూలీల పరిస్థితి ఏమిటి ?**

**జవాబు :** ప్రభుత్వం చెప్పేలెక్కలకు సాధారణ లెక్కలకు చాలా వ్యత్యాసం ఉంది. 33 వేల ఎకరాలకు 25 వేల మంది రైతు కూలీలు ఉన్నారని ప్రభుత్వం చెబుతోంది. కాని అంత తక్కువ మందితో వ్యవసాయ పనులు ఏమాత్రం పూర్తవ్వవు.

**ప్రశ్న : ప్రస్తుతం వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది?**

**జవాబు :** కుటుంబానికి నెలకు రూ. 2,500 ఇస్తున్నారు. నెలకు కనీసం నలుగురు సభ్యులున్న కుటుంబం దానితో బతకటం దుర్లభం.. ఇంతకు ముందు వ్యవసాయ కూలీలుగా మగవారు రోజుకు రూ.300, ఆడవారు రూ. 250 సంపాదించేవారు. నలుగురు కుటుంబ సభ్యులున్న కుటుంబం రోజుకు రూ.1000 సంపాదించేది.

**ప్రశ్న : రాజధాని ప్రాంతంలో రైతుకూలీల మనుగడ ఏమిటి?**

**జవాబు :** వారంతా నిర్మాణరంగంలో కార్మికులుగా రూపాంతరం చెందుతారని చెబుతున్నారు. నిజానికి వీరిది మట్టితో పెనవేసుకున్న బంధం . దీంతో భవన నిర్మాణ పనిచేస్తున్న వారు సాయంత్రానికల్లా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వరుస దినాలు పనులకు పోలేక అవస్థలు పడుతున్నారు.

**ప్రశ్న : అసలు గ్రీన్ ట్రిబ్యునల్ అంటే ఏమిటి ?**

**జవాబు :** పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో సమాజంపై దాని ప్రభావాన్ని గుర్తించి ముందుగానే హెచ్చరికలు చేసి ప్రజోపకారంగా రూపొందించడమే గ్రీన్ ట్రిబ్యునల్ కర్తవ్యం..

**ప్రశ్న : దీనికి జ్యుడీషియల్ అధికారాలు ఉంటాయా?**

**జవాబు :** తప్పకుండా ఉంటాయి...

**ప్రశ్న : దీనిలో ఎవరెవరు ఉంటారు ?**

**జవాబు :** సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జికి మరికొంత సమయం పొడిగించి గ్రీన్ ట్రిబ్యునల్‌లో నియమిస్తారు. ఒక సుప్రీం కోర్టులోని జడ్జిని కూడా దీనిలో ఉంటారు. వీరితో పాటు పర్యావరణం, ఇంజనీరింగ్, జీవవైవిధ్యంతోకూడిన నిపుణుల బృందం దీనిలో సభ్యులుగా ఉంటారు. చట్ట వ్యతిరేకులకు జరిమానా, (సర్‌చ్చార్జిలతో కలిపి కూడా) విధించే అవకాశం ఉంది.

**ప్రశ్న : మీరు ఏ విధంగా గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసును నమోదు చేశారు ?**

**జవాబు :** నిజానికి నేను కేసును సుప్రీంకోర్టులో నమోదు చేశాను...లార్డ్ షిప్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి దత్‌గారి ధర్మాసనానికి చేరింది. ప్రఖ్యాత న్యాయవాది శాంతి భూషణ్ ఈ కేసును వాదించారు. ఈ కేసు పూర్వాపరాలను పరీక్షించిన న్యాయమూర్తి దీనిలో పర్యావరణ, నీటి నిల్వలు, జీవవైవిధ్యానికి సంబంధించిన అంశాలు ఉండటంతో దీనిని కేంద్ర గ్రీన్ ట్రిబ్యునల్‌కు సిఫార్సు చేశారు. దీంతో శాంతిభూషణ్ సారథ్యంలో న్యాయవాదులు సంజయ్‌పారిక్, పారుల్‌గుప్తా, శ్రావన్ కుమార్ ఈ కేసును వాదిస్తున్నారు.

**ప్రశ్న : కేంద్ర ట్రిబ్యునల్ అంటున్నారు. ఇంకా ప్రాంతీయ ట్రిబ్యునళ్లు కూడా ఉన్నాయా ?**

**జవాబు :** దక్షిణ భారత దేశానికి చెన్నైలోని ప్రాంతీయ ట్రిబ్యునల్ ఉంది...ఇంకా తూర్పు భారతదేశానికి కోల్‌కతాలో ఉంది. పశ్చిమాన అహ్మదాబాద్‌లో ఉంది. అయితే వీటినుంచి కాకుండా ఒక్కసారే మేము కేంద్ర ట్రిబ్యునల్‌లో కేసు నమోదు చేశాం.

**ప్రశ్న : అసలు గ్రీన్ ట్రిబ్యునల్ అంకురార్పణ ఎలా జరిగింది ?**

**జవాబు :** 1980లలో ప్రపంచంలో పెనుమార్పులు సంభవిస్తూ కొన్ని దేశాలు వాతావరణాన్ని కాలుష్యం చేయడంతో ఐక్యరాజ్యసమితి కార్యదర్శి అన్నిదేశాలకు ఆదేశికాల (కార్టర్స్)ను రూపొందించారు. పర్యావరణ పరిరక్షణ, మానవవనరుల అభివృద్ధి శాఖ, మానవ హక్కులు దీని నుంచే ఉద్భవించాయి. 1980ల్లో మానవ వనరుల అభివృద్ధి శాఖ దేశంలో నెలకొల్పబడగా, మానవ హక్కుల సంస్థను 1990లో ఏర్పాటు చేశాయి. అయితే పర్యావరణ పరిరక్షణ (కేంద్ర గ్రీన్ ట్రిబ్యునల్) మాత్రం 2010లో నెలకొల్పబడింది. గ్రీన్ ట్రిబ్యునల్‌లో ట్రిబ్యునల్‌గా సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి స్వతంత్రకుమార్ మరో ప్రస్తుత సుప్రీకోర్టు జడ్జి ఇందులో సభ్యులుగా ఉన్నారు.

**ప్రశ్న : దీనిలో కేసు వేయడం ఎలా**

**జవాబు :** ముందుగా సముద్రజలాల అసమతుల్యత, పర్యావరణ, జీవవైవిధ్యాల్లో సంభవించనున్న మార్పులు అవి సమాజం మీద చూపే దుష్ప్రభావంపై మనం కేసుకు సంబంధించి విషయ సూచీ (ఇండెక్స్)ను రూపొందించి అధ్యయనానికి సంబంధించిన వాదాన్ని కోర్టుకు విన్నవించాలి. మన వాదంతో కోర్టు ఏకీభవిస్తే దాన్ని ఎక్స్‌పర్ట్ కమిటీకి (నిపుణుల బృందానికి ) పంపుతుంది. ఒకవేళ దానిలో స్పష్టత లోపిస్తే ట్రిబ్యునల్ కేసు కొట్టివేస్తుంది. ప్రస్తుతం మనకేసును ట్రిబ్యునల్ అంగీకరించింది. దీంతో వాదనలు జరగనున్నాయి.

**ప్రశ్న : ఈ కేసులో ఎవరిని ప్రత్యర్థులుగా నమోదు చేశారు?**

**జవాబు :** రాజ్యాంగాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రిని, సీఆర్‌డీఏ కమిషనర్, ఛైర్మన్ (చంద్రబాబునాయుడు)లను ప్రధాన ప్రత్యర్థులుగా పేర్కొంటూ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి,( వెంకయ్యనాయుడు) కేంద్ర అటవీ, పర్యావణ మంత్రిత్వశాఖ, యూనియన్ వాటర్ రీసోర్స్‌లను జవాబుదారీలుగా నోటీసు కాపీలను ట్రిబ్యునల్ ప్రత్యర్థులకు జారీ చేస్తూ వ్యక్తిగతంగా కూడా వారికి నోటీసులు అందించాలని ఆదేశించింది. వీటిపై కౌంటర్ అఫిడవిట్ నమోదు చేయాలని రాజ్యాంగ ప్రత్యర్థులకు ఆదేశించింది. దీనికి స్పందించిన సీఆర్‌డీఏ కమిషనర్ ట్రిబ్యునల్‌కు వాంగ్మూలం పంపారు. మిగతా మంత్రిత్వశాఖలు కూడా ఇదే వాంగ్మూలాన్ని దత్తత తీసుకున్నామని సంస్థకు తెలిపాయి.

**ప్రశ్న : ట్రిబ్యునల్‌కు సీఆర్‌డీఏ కమిషనర్ వాంగ్మూలంలో ఏముంది ?**

**జవాబు :** 1908 నుంచి రాజధాని ప్రాంతం బంజరు భూములని, ఇక్కడ జొన్నలు తప్ప ఏమీ పండవని, వరద ముంపు ప్రాంతాలు భూకంపాల జోన్‌లు దీనిలో లేదని సీఆర్‌డీఏ కమిషనర్ ట్రిబ్యునల్‌కు వాంగ్మూలం ఇచ్చారు.

**ప్రశ్న : దీనిపై మీ పోరాటం**

**జవాబు :** దీనిపై ఆర్టీఐ చట్టంతో సమాచారాన్ని సేకరించాను...దీనిలో ఇదే సీఆర్‌డీఏ కమిషనర్ సమాచారమిస్తూ .. ఇది మూడు పంటలు పండే భూమని, సుమారు 120 రకాల పంటలు పండుతాయని, ఈ ప్రాంతానికి వరదముంపు, భూకంప ముప్పు ఉన్నాయని మొదటి వాంగ్మూలానికి విరుద్ధంగా సమాచారం ఇచ్చారు.

**ప్రశ్న : శంకు స్థాపనపై మీ అభిప్రాయం ఏమిటి ?**

**జవాబు :** నిజానికి చంద్రబాబునాయుడు అధికారం దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో పాటు సుప్రీంకోర్టు చీఫ్ జడ్జీలు, ఇతర కేంద్ర మంత్రులు హాజరవ్వడం దిగ్భ్రాంతికి గురిచేసింది.

**ప్రశ్న : కార్యక్రమానికి ముందు గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి లేకుండా పంట పొలాలను నష్ట పరచడంపై మీరు ఎలా స్పందించారు?**

**జవాబు :** దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ తీసుకున్నారు. కార్యక్రమానికి అడ్డు వస్తాయని తానే పంపు సెట్లకు కరెంటును నిలుపుదల చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చానని, అలాగే పంటపొలాలను నరికించి వేశానని ఆయన తెలిపారు.

**ప్రశ్న : అంటే అప్పటికి మీరు ట్రిబ్యునల్‌కు వెళ్లలేదా?**

**జవాబు :** నేను ట్రిబ్యునల్‌కు 137 పేజీల కాపీను అక్టోబరు 8న, ఫైలు చేశాను. అదేనెల 10న విచారణ చేసి రైతు గట్లనుగాని, లెవలింగ్, లేదా పిడికెడు మట్టిని గాని తీయవద్దని కోర్టు ఆదేశాలను జారీచేసింది. అయితే మంత్రులు నారాయణ, పత్తిపాటి పుల్లారావులు అత్యుత్సాహంతో బుల్‌డోజర్లతో 400 ఎకరాలు ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని అక్టోబరు 16న తాము ట్రిబ్యునల్‌లో మళ్లీ వాదనలు వినిపించాము.

**ప్రశ్న : దీనిపై ట్రిబ్యునల్ స్పందన ఎలా ఉంది ?**

**జవాబు :** ట్రిబ్యునల్‌ను ఆదేశాలను బే ఖాతరు చేసినందుకు ఈ కేసును సుమోటోగా స్వీకరించిన ఎన్‌జీసీ గుంటూరు కలెక్టర్‌కు మెజిస్ట్రేట్ పవర్ నోటీసులు ఇచ్చి, రిజిస్టర్ ఆదేశాలు దస్త్ (చేతికిచ్చిరండి)చేయండని ఆదేశించి ఎన్‌జీటీలో కేసు నమోదు చేశారు. ఈ కేసు వాదిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వ లాయర్లు పిడికెడు మట్టి కూడా అక్కడినుంచి కదల్చమని ట్రిబ్యునల్‌కు హామీ ఇచ్చారు. అయినా అక్టోబరు 22న శంకుస్థాపన కార్యక్రమం జరిగిందన్నారు.

**ప్రశ్న : రాజధాని నిర్మాణానికి ఎన్‌జీటీ అంగీకారం ఎందుకు తీసుకోవాలి ?**

**జవాబు :** ఏరాష్ట్రానికైనా 1.7 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంది. అంతకు మించి నిర్మాణాలు చేపడితే కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. అమరావతి రాజధాని నగరాన్ని ప్రభుత్వం 217 కిమీ పరిధిలో నిర్మిస్తోంది.

**ప్రశ్న : నిర్మాణానికి వెళ్లే ముందు ప్రభుత్వం ప్రజలకు ఎలా తెలియచేయాలి ?**

**జవాబు :** ప్రపోజల్ చేసిన (నిర్ణయించిన) నిర్మాణాల భూములను వార్తా పత్రికల్లో ప్రచురించి ఒక నెలరోజులు ప్రజలకు అందుబాటులో ఉంచి దానిపై ఫిర్యాదులను ప్రభుత్వం సేకరించాల్సి ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 9న ప్రచురణకు ఇచ్చామని ప్రకటించింది. దాని నకళ్లు మాత్రం ఎన్‌జీటీలో నవంబరు 16న చూసినా లేకపోవడంతో ట్రిబ్యునల్ అధికారులను నిలదీసింది. దీనికి వారు సమాధానమిస్తూ సాంకేతిక లోపంతో నమోదు కాలేదని తెలపడంతో ట్రిబ్యునల్ 12 గంటల్లో దానిని ఆన్‌లైన్‌లో ప్రచురించాలని ఆదేశించింది. దీంతో అధికారులు డాక్ట్రిన్ డాక్యుమెంట్‌ను (స్వంతంగా తయారు చేసి) కాపీని పెట్టారు. ప్రచురణ తేదీ సెప్టెంబరు 27 కాగా అక్టోబరు 9వరకు అంటే కేవలం 11 రోజుల సమయాన్ని మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంచింది. దానిలో సుమారు 80 నిబంధనలు ఉన్నాయి. ఈ పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈఐఏ, ఈఎంటీ, ఎంఓఈఎఫ్‌ఎఫ్‌గా రూపొందించింది.

**ప్రశ్న : దీనిపై మీరు ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు ?**

**జవాబు :** సమాచార హక్కు చట్టం కింద నాకు ఒక కాపీ ఇవ్వాలని అడిగాను... అందుకు ప్రభుత్వం నిరాకరించి పనిదినాల్లోని పనిగంటల్లో దీనిని చదువుకోవచ్చునని సమాధానం ఇచ్చింది.

**ప్రశ్న : అసలు రాష్ట్ర ప్రభుత్వం ఇంతగా ఎందుకు బరితెగిస్తోంది ?**

**జవాబు :** ప్రతిపక్ష అజ్ఞానంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురులేకుండా పోయింది...ఇప్పటివరకు ప్రతిపక్షం పాయింట్ ఆఫ్ ఆర్డర్ పై ఒక్క ప్రశ్న కూడా వేసినట్లు అసెంబ్లీ రికార్డ్‌లో లేదు. దీంతో ప్రజలు చాలా నష్టపోతున్నారు.

**ప్రశ్న : రాజధాని నిర్మాణం కోసం 109, 110 జీవోలను ప్రభుత్వం విడుదల చేసింది కదా దానిపై మీ అభిప్రాయం ?**

**జవాబు :** రాష్ట్ర ప్రభుత్వం సిసిడీఎంఏ అనే సంస్థను ఏర్పాటు చేసింది. అంటే కాపిటల్ సిటీ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఇది ఒక లాభాపేక్ష సంస్థ... దీనికోసం జివో 109,110లను విడుదల చేసింది. దీని ప్రకారం 7,300 చదరపు కిలోమీటర్ల రాజధాని ప్రాంతం ఈ సంస్థ గుప్పిట్లో ఉంటుంది. ఈ పరిధిలోని పంచాయతీలు, జెడ్‌పీటీసీలు, ఎంపీటీసీలు, వాటి అధికారాలు రద్దవుతాయి. పన్ను, డ్రైనేజ్, అభివృద్ధి ఇంకా ఏవిధమైన సేవలైనా, ఎటువంటి లావాదేవీలైనా పూర్తి అధికారం సీసీడీఎంఏ సంస్థకే ఉంటుంది. అక్కడ ప్రజాప్రతినిధులు ఉండరన్నమాట. పూర్తిగా ప్రైవేటు పరం అవుతుంది. నిజానికి ఇది రాజ్యాంగ వ్యతిరేకం, దేశ సార్వభౌమాధికారానికి ముప్పు.

**రాజధాని పాఠకులకు ఎన్నో విషయాలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు...**


## అదనపు ఆదాయం

మీకు తీరుస్తుంది ఎన్నో అవసరాలు!
మీరు ఏ రంగానికి చెందిన వారైనా సరే!
ఉద్యోగులు, చిరుద్యోగులు, నిరుద్యోగులు, వ్యవసాయ దారులు,
గృహిణులు మీరు ఏ పనిలో ఉన్నా
పూర్తి కాలం (ఫుల్‌టైం) లేదా పరిమిత కాలం(పార్ట్ టైం)
మీ అవకాశాన్ని బట్టి, మీ నోటి మాటే పెట్టుబడిగా
ఆదాయం సమకూర్చుకునే అద్భుత అవకాశం మీ కోసం ఎదురు చూస్తున్నది
వెంటనే సంప్రదించండి
9440662699, 9676844442


## పోలియో చుక్కలు వేయించండి

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా జరగనున్న 2వ విడత పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు లోపు వున్న ప్రతి ఒక్కరిని పోలియో చుక్కలు వేయించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.శనివారము జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 0నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు వున్నవారు 4,69,878 గా గుర్తించడం జరిగిందన్నారు.వీరిలో సుమారు 10వేల మంది పిల్లలు తల్లిదండ్రులతో వలస వచ్చిన వారున్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు వేయవలసిన బాధ్యత వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందిపై ఉందన్నారు.



సంయుక్త కలెక్టర్ డా. శ్రీధర్


## Muhammadia High School

English Medium

#39-5-74, Masjid Street, First Right,
Labbipet, Vijayawada - 10.
Ph: 0866-6614111, 6624111.

### ప్రత్యేకతలు

- ఇంగ్లీషు మీడియం
- టాటా క్లాస్ ఎడ్జ్ ఇ లెర్నింగ్ విద్యా విధానం
- అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది
- బహుముఖ వికాసానికి అవిరళ కృషి
- కో కరిక్యులర్, ఎక్స్ట్రా కరిక్యులర్ (బోధన, బోధనేతర)
- కార్యక్రమాల మేళవింపు
- వ్యక్తిగత శ్రద్ధ, ప్రత్యేక పర్యవేక్షణ
- విలువల ఆధారిత ప్రయోజనాత్మక విద్య
- అత్యాధునిక విద్యా విజ్ఞాన బోధన
- స్పోకెన్ ఇంగ్లీషుపై ప్రత్యేక ప్రాధాన్యత
- క్రమబద్ధమైన దీనియాత్ తరగతులు
- సమర్థులైన మహిళా బోధన, బోధనేతర సిబ్బంది
- విద్యార్థులకు వాహన సదుపాయం








# శ్రీశైవ క్షేత్రమూ నిత్య శివరాత్రి క్షేత్రము

శ్రీ శైవక్షేత్ర దర్శన ఫలసూక్తములు (వివరణ) యుగాలు మారినట్లు యుగ ధర్మాలు మారుతాయి. ఈ కలియుగంలో శివారాధనను మించినది మరొకటి లేదు. కుల,మత,జాతి, వర్గ, వర్ణ, లింగ, వయోభేదములు లేకుండా ప్రతి ఒక్కరూ ప్రేమతో కూడిన ఆనందమయ జీవితాన్ని పొందాలి. ఆనందమే శివుడు, ప్రతి ఒక్కరు భగవంతునికి స్వయంగా సేవచేసుకునే భాగ్యాన్ని కలుగచేయాలనే సదుద్దేశంతో శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆశీర్వాద బలంతో ఇక్కడ దివ్య సిద్ధ శ్రీ శ్రీ శైవక్షేత్రాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. విశ్వశాంతి కొరకు లోకకళ్యాణార్థం శివమతస్థాపన, శివతత్త్వ ప్రచారంతో, అఖిలాండకోటి బ్రహ్మాండాలలో విశిష్టమైన భూలోకంలో ధర్మజ్యోతులను ప్రజ్వల్లింప చేయాలనే అఖండ సంకల్పమే.

శ్రీశైవక్షేత్రాలలో ప్రతిష్ఠించబడి యుగధర్మలింగాలుగా పిలువబడుతున్న

1. చిదంబరం - ఆకాశలింగం
2. కంచి- పృథ్వి లింగం
3. శ్రీకాళహస్తి - వాయులింగం
4. అరుణాచలం- అగ్నిలింగం
5. జంబుకేశ్వరం- జలలింగం

శివలింగములకు అర్చనాభిషేకములు, భూగృహములో ప్రతిష్ఠించబడిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామివార్లకు అన్నాభిషేకములు, రాజరాజేశ్వరీ దేవిసమేత శ్రీ కోటిలింగేశ్వర స్వామివార్లకు అభిషేకార్చనలు, సహస్రలింగార్చనలు, మహాలింగార్చనలు, జప, తప, జ్ఞాన,యోగాలతోపాటు శ్రీ శివస్వామివారిచే ప్రతినిత్యము జరుపబడుచున్న నిత్య కోటిలింగాల ప్రతిష్ఠా కార్యక్రమాలతో నిత్య శివరాత్రిగా భాసిల్లుతున్న శ్రీశైవక్షేత్రములో జరుపబడు పూజా కార్యక్రమాలు విశేష ఫలితాలు ఇస్తాయి.






**సహస్ర శివలింగ ప్రతిష్ఠలు**

పార్వతీ పరమేశ్వరుల సంపూర్ణ ఆశీర్వాదముతో పవిత్ర కృష్ణానది ఉత్తర వాహిణిగా ప్రవహిస్తున్న పవిత్ర కృష్ణానది ఉత్తరవాహిణిగా ప్రవహిస్తూ సాక్షాత్ భూకైలాసంగా నిర్మించబడిన శ్రీశైవక్షేత్రంలో వ్యవస్థాపక పీఠాధిపతులు శ్రీశివస్వామి వారి అమృత సంకల్పంతో కోటిలింగాల ప్రతిష్టలలో భాగంగా 12 అంగుళాల పరిమాణము కలిగిన సహస్ర శివలింగములతో ప్రతిష్ఠ చేశారు. శ్రీ పార్వతీ పరమేశ్వరుల నిత్య కల్యాణ మహోత్సవాలను భక్తులతో జరిపించుటకు శుభనిర్ణయముగావించాము. భగవంతుని అనుగ్రహము పొందగోరు వారు రావలసిందిగా కోరుచున్నట్లు శివస్వామి తెలిపారు.



Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, APTEL 14598 / 2015.